
సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు



హమ్మయ్యా..! గట్టెక్కిన తుఫాన్ గండం..

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 26 అక్టోబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 268 / పేజీలు : 8 / వెల : రూ.5/-





# నడకదారిలో తిరుమలకు వెళుతున్నారా..?

## అయితే ఈ సూచనలు పాటించాల్సిందే..!

అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ వేంకటేశ్వర స్వామికి కోట్లాది మంది భక్తులున్నారు. ఆ కలియుగ దైవాన్ని రెప్ప పాటే దర్శించుకుంటే చాలనుకుంటారు. ఇందుకు వ్యయప్రయాసలకు ఓర్చి తిరుమలకు చేరుకుంటారు.

అలిపిరి, శ్రీవారి మెట్టుమార్గాల నుంచి శ్రీహరి దర్శనం కోసం తిరుమలకు కాలి నడకన వెళ్ళాలంటే కొన్ని సూచనలు పాటించాల్సిందేనని చెబుతోంది తిరుమల ది. ఈ మధ్య కాలంలో భక్తుల్లో గుండె సంబంధిత కేసులు ఎక్కువగా నమోదు కావడంపై టీటీడీ అప్రమత్తం అయ్యింది. ఈ మేరకు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని టీటీడీ పలు సూచనలు చేసింది. 60 ఏళ్లు దాటిన వృద్ధులు, మధుమేహం, అధిక రక్తపోటు, ఉబ్బసం, మూర్ఛ, కీళ్ల వ్యాధులు ఉన్న భక్తులు తిరుమలకు కాలినడకన రావడం మంచిది కాదంటోంది టీటీడీ. ఊబకాయంతో బాధపడుతున్న భక్తులు, గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు తిరుమల కొండకు నడక దారిన రావడం శ్రేయస్కరం కాదని టీటీడీ చెబుతోంది. తిరుమల కొండ సముద్ర మట్టానికి చాలా ఎత్తులో ఉండటం కారణంగా ఆక్సిజన్ స్థాయి తక్కువగా ..2వ పేజీలో



# 'ఇంజనీరింగ్ కాలేజీల్లో మిగిలిపోయిన సీట్లకు నాలుగో విడత కౌన్సెలింగ్ జరపాలి

## హైకోర్టులో పిటిషన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కాలేజీల్లో నాలుగో విడత కౌన్సెలింగ్ నిర్వహించాలని ఓ విద్యార్థి తల్లి హైకోర్టులో గురువారం పిటిషన్ దాఖలు చేశారు. వరదల కారణంగా చాలా మంది విద్యార్థులు ప్రవేశాలు పొందలేకపోయారని, వారందరికీ మరోమారు కౌన్సెలింగ్ జరిపి సీట్లు ఇవ్వాలని ఆమె పిటిషన్ లో కోరారు..

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవేశాలు ముగిసిన సంగతి తెలిసిందే. అయితే ఇంజినీరింగ్‌తోపాటు ఇతర ప్రొఫెషనల్ కోర్సుల్లో మిగిలిపోయిన సీట్ల భర్తీకి నాలుగో విడత కౌన్సెలింగ్ నిర్వహించేలా అధికారులను ఆదేశించాలని కోరుతూ విజయవాడకు చెందిన విద్యార్థి తల్లి పలగర అనసూర్య.. హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో సుమారు 25 వేల సీట్లు ఖాళీగా ఉన్నాయని, ప్రవేశాలకు అర్హులున్నప్పుడు సీట్లను వృథా చేయవద్దని సుప్రీంకోర్టు చెప్పిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. కౌన్సెలింగ్ సమయంలో ఏపీలోని వివిధ ప్రాంతాల్లో వరదలు సంభవించాయని, వరదల కారణంగా తన కుమారుడితోపాటు, పలువురు విద్యార్థులు ప్రవేశాలు పొందలేకపోయారని, నచ్చిన బ్రాంచ్‌ల్లో సీట్లు పొందలేకపోయారని ..2వ పేజీలో

# యుద్ధ భూమిలో సమస్యలు... పరిష్కారం కావు !

## ఉక్రెయిన్, పశ్చిమాసియాలో పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయి

ఉక్రెయిన్, పశ్చిమాసియాలో పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. ఆయా ప్రాంతాల్లో శాంతి స్థాపన దిశగా కృషి చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. భారత్-జర్మనీ 7వ 'ఇంటర్ గవర్నమెంటల్ కన్సల్టేషన్స్' చర్చల్లో భాగంగా భారత్ పర్యటనకు వచ్చిన జర్మన్ ఛాన్సలర్ ఒలాఫ్ స్కోల్జ్‌తో దిల్లీలో భేటీ సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు.

- ఆయా ప్రాంతాల్లో శాంతి స్థాపన దిశగా కృషి చేసేందుకు భారత్ సిద్ధం
- భారత్ పర్యటనకు వచ్చిన జర్మన్ ఛాన్సలర్ ఒలాఫ్ స్కోల్జ్‌తో దిల్లీలో భేటీ
- వీలైనంత త్వరగా వీటికి పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది
- యుద్ధాల వల్ల సమస్యలు పరిష్కారమవుతాయని భారత్ ఎప్పటికీ విశ్వసించదు
- పలు అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉంది
- ప్రపంచ వ్యాప్తంగా ఉద్రిక్తతలు, విభేదాలు ఉన్నప్పటికీ భారత్, జర్మనీల మధ్య
- వ్యూహాత్మక భాగస్వామ్యం ఇరుదేశాల అభివృద్ధికి బలమైన పునాదిగా మారింది
- ఈ రెండు దేశాల మధ్య భాగస్వామ్యం కేవలం లావాదేవీలకే పరిమితం కాలేదు
- రెండు బలమైన ప్రజాస్వామ్య దేశాల పరివర్తనకు నిదర్శనంగా నిలిచింది
- జర్మనీ ప్రకటించిన 'ఫోకస్ ఆన్ ఇండియా'ను ప్రధాని మోదీ స్వాగతించారు
- ఇరుదేశాల భాగస్వామ్యాన్ని మరింత విస్తృతం చేయాలి : భారత్ ప్రధాని మోదీ



2 లో


**ఢిల్లీ:** ఉక్రెయిన్, పశ్చిమాసియాలో పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. ఆయా ప్రాంతాల్లో శాంతి స్థాపన దిశగా కృషి చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. భారత్- జర్మనీ 7వ 'ఇంటర్ గవర్నమెంటల్ కన్సల్టేషన్స్' చర్చల్లో భాగంగా భారత్ పర్యటనకు వచ్చిన జర్మన్ ఛాన్సలర్ ఒలాఫ్ స్కోల్జ్‌తో దిల్లీలో భేటీ సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్- రష్యా మధ్య సుదీర్ఘంగా యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో ఈ సమస్యకు పరిష్కారం దిశగా భారత్ చొరవ చూపాలని ఒలాఫ్ విజ్ఞప్తి చేశారు. "ఉక్రెయిన్, పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయి. వీలైనంత త్వరగా వీటికి పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా కృషి చేసేందుకు భారత్ సిద్ధంగా ఉంది. యుద్ధాల వల్ల

# తెదేపా సభ్యత్వ నమోదు.. అక్టోబర్ 26 నుంచే..

## రూ.100తో రూ.5 లక్షల వరకు బీమా

సభ్యత్వ నమోదు, పార్టీ బలోపేతం, నామినేటెడ్ పదవుల భర్తీపై ఉండవల్లిలోని తన నివాసంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.

- పార్టీని బలోపేతం చేయడం, నామినేటెడ్ పదవుల భర్తీపై నేతలతో చర్చలు
- తెదేపా సభ్యత్వ నమోదును రికార్డు స్థాయిలో చేపట్టేలా తెదేపా ఏర్పాట్లు చేస్తోంది
- సాధ్యమైనంత త్వరగా రెండో లిస్ట్ విడుదల చేసేలా కసరత్తు చేస్తున్నారు
- మొదటి దశలో ఇచ్చిన 21 నామినేటెడ్ పదవులకు రెట్టింపు సంఖ్యలో రెండో జాబితా
- నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో కూటమి పక్షాలతోనూ చంద్రబాబు సంప్రదింపులు
- కష్టపడిన వారికే పదవి అనే విధానంలో భాగంగా నామినేటెడ్ పోస్టులకు ఎంపికపై చర్చ
- తెదేపా అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**అమరావతి:** తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమంపై ఆ పార్టీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సమీక్షించారు. పార్టీని బలోపేతం చేయడం, నామినేటెడ్ పదవుల భర్తీపై ఉండవల్లిలోని తన నివాసంలో నేతలతో చర్చించారు. శనివారం (అక్టోబర్ 26) నుంచి ప్రారంభమయ్యే తెదేపా సభ్యత్వ నమోదును రికార్డు స్థాయిలో చేపట్టేలా తెదేపా ఏర్పాట్లు చేస్తోంది. రూ.100 సభ్యత్వంతో తెదేపా కార్యకర్తలకు రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా, వారి కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం, ఉపాధి కోసం సాయం అందించనున్నారు. అలాగే, రెండో దఫా నామినేటెడ్ పదవుల భర్తీపై ఉదయం నుంచి మూడు గంటల పాటు నేతలతో సీఎం చర్చించారు. సాధ్యమైనంత త్వరగా రెండో లిస్ట్ విడుదల చేసేలా కసరత్తు చేస్తున్నారు. మొదటి దశలో ఇచ్చిన 21 నామినేటెడ్ పదవులకు రెట్టింపు సంఖ్యలో రెండో జాబితా ఉంటుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో కూటమి పక్షాలతోనూ చంద్రబాబు సంప్రదింపులు జరుపుతున్నారు. కష్టపడిన వారికే పదవి అనే విధానంలో భాగంగా నామినేటెడ్ పోస్టులకు ఎంపికపై చర్చిస్తున్నారు.

# ఏపీలో దీపావళి నుంచే ఉచిత గ్యాస్..

## 48 గంటల్లో నగదు జమ

- ఆంధ్రప్రదేశ్‌లో దీపావళి నుంచి ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమం ప్రారంభం
- ఈనెల 29 నుంచి ఉచిత గ్యాస్ బుకింగ్స్ ప్రారంభమవుతాయి
- సిలిండర్ బుక్ చేసుకోగానే ప్రజలకు ప్రభుత్వం నుంచి సమాచారం వెళ్తుంది
- 24 నుంచి 48 గంటల్లో సిలిండర్‌ను అందిస్తామని ఆయిల్ కంపెనీలు చెప్పాయి
- పట్టణాల్లో అయితే 24 గంటల్లోనే సరఫరా చేస్తాం..
- సిలిండర్ అందిన క్షణం నుంచి 48 గంటల్లోపు వారి ఖాతాల్లో నగదు జమ
- రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆయిల్ కంపెనీలకు రూ.894 కోట్లు అందిస్తాం
- సీఎం చేతుల మీదుగా ఈ నెల 29న ఆయిల్ కంపెనీలకు చెక్కు అందిస్తున్నాం
- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో దీపావళి నుంచి ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ పథకానికి సంబంధించిన వివరాలను పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరించారు. ఈనెల 29 నుంచి ఉచిత గ్యాస్ బుకింగ్స్ ప్రారంభమవుతాయని చెప్పారు. ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి బుక్ చేసుకోవచ్చన్నారు. "సిలిండర్ బుక్ చేసుకోగానే ప్రజలకు ప్రభుత్వం నుంచి సమాచారం వెళ్తుంది. 24 నుంచి 48 గంటల్లో సిలిండర్‌ను అందిస్తామని ఆయిల్ కంపెనీలు చెప్పాయి. పట్టణాల్లో అయితే 24 గంటల్లోనే సరఫరా చేస్తామని తెలిపాయి. సిలిండర్ అందిన క్షణం నుంచి 48




గంటల్లోపు వారి ఖాతాల్లో నగదు జమ అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆయిల్ కంపెనీలకు రూ.894 కోట్లు అందిస్తాం. సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఈ నెల 29న ఆయిల్ కంపెనీలకు చెక్కు అందిస్తున్నాం' అని మంత్రి వివరించారు.

# నడకదారిలో తిరుమలకు వెళుతున్నారా..?

**(మొదటిపేజి తరువాయి)** ఉంటుందని స్పష్టం చేస్తోంది. కాలినడకన రావడం చాలా ఒత్తిడితో కూడుకున్న విషయం కాబట్టి గుండె సంబంధిత వ్యాధులు, ఉబ్బస వ్యాధిని తీవ్రతరం చేసే అవకాశం ఉందని ప్రకటన లో పేర్కొంది టీటీడీ. భక్తులు తదనుగుణంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటున్న టీటీడీ.. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న భక్తులు వారి రోజువారి మందులు వెంట తెచ్చుకోవడం ద్వారా సమస్యలను నివారించవచ్చని టీటీడీ చెబుతోంది. కాలినడకన వచ్చే భక్తులకు ఏమైనా సమస్యలు ఎదురైతే అలిపిరి కాలిబాట మార్గం లోని 1500 మెట్టు, గాలి గోపురం, భాష్యకార్ల సన్నిధి వద్ద వైద్య సహాయం పొందవచ్చని టీటీడీ సూచిస్తోంది. తిరుమలలోని అశ్వినీ ఆసుపత్రి, ఇతర వైద్యశాలల్లో 24x7 వైద్య సదుపాయం పొందవచ్చన్న టీటీడీ భక్తులకు తెలియజేస్తోంది. దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అత్యవసర పరిస్థితుల్లో తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో డయాలసిస్ సౌకర్యం అందుబాటులో ఉందని పేర్కొంది టీటీడీ. తిరుమలకు కాలినడకన రాదలచిన భక్తులు తప్పనిసరిగా సూచనలు పాటించి సహకరించాలని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.




## యుద్ధ భూమిలో సమస్యలు
# పరిష్కారం కావు

**(మొదటిపేజి తరువాయి)** సమస్యలు పరిష్కారమవుతాయని భారత్ ఎప్పటికీ విశ్వసించదు" అని మోదీ పేర్కొన్నారు. మరోవైపు 20వ శతాబ్దంలో ఏర్పాటైన గ్లోబల్ ఫోరమ్‌లు 21 శతాబ్దపు సవాళ్లను పరిష్కరించడానికి సరిపోవని మోదీ అభిప్రాయపడ్డారు. ఐక్యరాజ్య సమితి భద్రతామండలితో సహా పలు అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రతిపాదనలతో స్కోల్జ్ కూడా ఏకీభవించారు. అంతకుముందు ఇంటర్ గవర్నమెంటల్ కన్సల్టేషన్స్ సదస్సును ప్రారంభించిన మోదీ.. ప్రపంచ వ్యాప్తంగా ఉద్రిక్తతలు, విభేదాలు ముసురుకున్నప్పటికీ భారత్, జర్మనీల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఇరుదేశాల అభివృద్ధికి బలమైన పునాదిగా మారిందని పేర్కొన్నారు. ఈ రెండు దేశాల మధ్య భాగస్వామ్యం కేవలం లావాదేవీలకే పరిమితం కాలేదని, రెండు బలమైన ప్రజాస్వామ్య దేశాల పరివర్తనకు నిదర్శనంగా నిలిచిందని చెప్పారు. జర్మనీ ప్రకటించిన 'ఫోకస్ ఆన్ ఇండియా'ను ప్రధాని మోదీ స్వాగతించారు. ఇరుదేశాల భాగస్వామ్యాన్ని మరింత విస్తృతం చేయాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.

## హమ్మయ్యా..! గట్టెక్కిన తుఫాన్ గండం..

**కానీ ఈ జిల్లాలకు ఫుల్‌గా వర్షాలే వర్షాలు**

దానా తుఫాన్ దెబ్బకు ఒడిశా చిగురుటాకులా వణుకుతోంది. తుఫాన్ తీరం దాటిన సమయంలో విరుచుకుపడిన రాకాసి గాలులు.. భారీవర్షం.. జనజీవనాన్ని అస్తవ్యస్థం చేశాయి. NDRF, SDRF బలగాలతోపాటు జిల్లా యంత్రాంగం ఎక్కడికక్కడ సహాయ చర్యల్లో పాల్గొంటున్నాయి.



ఈ రోజు అక్టోబరు 25 ఉదయం 0830 గంటలకు తీవ్రమైన తుఫాను "దానా" గంటకు 10 కిమీ వేగంతో ఉత్తర-వాయువ్య దిశగా కదిలి తుఫానుగా బలహీనపడి, ఉత్తర కోస్తా ఒడిశా మీదుగా 21.20ళీ ఉత్తర అక్షాంశం, 86.70ళీ తూర్పు రేఖాంశం, భద్రక్‌కు (ఒడిశా) ఈశాన్యంగా 30 కి.మీ దూరంలో.. ధమరాకు(ఒడిశా) వాయువ్యంగా 50 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉంది. తుఫాను కేంద్రం చుట్టూ గరిష్ట స్థిరమైన గాలి వేగం గంటకు 80-90 కిలోమీటర్లు.. గరిష్టంగా 100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. ఇది తీరం దాటిన 6 గంటలలో తరువాత ఉత్తర ఒడిశా వద్ద వాయువ్య దిశగా కదులుతూ, క్రమంగా బలహీనపడి తీవ్ర వాయుగుండంగా మారుతుంది. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణంలో వాయువ్య దిశగా గాలులు వీస్తున్నాయి.

## ఐసీఐసీఐ బ్యాంకు స్కామ్‌లో కీలక పరిణామం

**విజయవాడ:** విజయవాడ ఐసీఐసీఐ బ్యాంకు స్కామ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. బ్యాంకు మేనేజర్ నరేశ్ బృందం పెట్టుబడి పెట్టిన సంస్థకు సీఐడీ నోటీసులు ఇచ్చింది. నెక్సస్ సంస్థతో నరేశ్ లావాదేవీలు జరిపినట్లు సీఐడీ గుర్తించింది. ఖాతాదారుల నుంచి కాజేసిన డబ్బంతా నరేశ్ బృందం నెక్సస్ గ్రోత్‌లో పెట్టుబడి పెట్టినట్టు సమాచారం. దీంతో నరేశ్‌తో లావాదేవీలు నిర్వహించినవారిని సీఐడీ అధికారులు విచారించే అవకాశముంది. ఇప్పటికే మూడు బృందాలుగా ఏర్పడిన సీఐడీ అధికారులు విజయవాడ, నరసరావుపేట, చిలకలూరిపేట శాఖల్లో తనిఖీలు నిర్వహించారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట బ్రాంచిలో నరేశ్ చేసిన మోసాలను జోనల్ మేనేజర్ సందీప్ మెహ్రా గుర్తించారు. అతను పనిచేసిన కాలంలో వివిధ శాఖల్లో కలిపి మొత్తం 72 మంది ఖాతాదారుల నుంచి రూ.28 కోట్లు కాజేసినట్లు విజయవాడలోని సీఐడీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. అక్కడి నుంచి కేసు గుంటూరు సీఐడీ కార్యాలయానికి బదిలీ చేశారు.

## డిగ్రీ అర్హతతో ఏపీ కోఆపరేటివ్
# బ్యాంకులో ఉద్యోగాలు..

**ఎలాంటి రాత పరీక్ష లేకుండానే కొలువు సొంతం**

ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్‌లో ఎలాంటి రాత పరీక్ష లేకుండా కేవలం విద్యార్హతలతో బ్యాంకు ఉద్యోగాలు పొందే అవకాశం వచ్చింది. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవచ్చు. ఆఫ్ లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.. పూర్తి వివరాలు ఈ కింద తెలుసుకోవచ్చు..

విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్.. రాష్ట్రంలోని గుంటూరు, చిత్తూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో అప్రెంటిస్ ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తూ ప్రకటన విడుదల చేసింది. డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత అర్హత ప్రమాణాలు కలిగిన వారు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హులైన అభ్యర్థులు అక్టోబర్ 28వ తేదీలోగా ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చని తన ప్రకటనలో పేర్కొంది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 24 అప్రెంటిస్ ఖాళీలను భర్తీ చేయనుంది. ఎలాంటి రాత పరీక్ష లేకుండా డిగ్రీలో సాధించిన మార్కులు, ధ్రువపత్రాల పరిశీలన ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.




**ఖాళీల వివరాలు..**

కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలో ఖాళీల సంఖ్య: 17
గుంటూరు జిల్లాలో ఖాళీల సంఖ్య: 7
చిత్తూరు జిల్లాలో ఖాళీల సంఖ్య: 1

ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి బ్యాంకింగ్/ కామర్స్/ అకౌంటింగ్ అండ్ ఆడిట్/ అగ్రికల్చర్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో బ్యాచిలర్స్ డిగ్రీలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అభ్యర్థికి తెలుగు, ఇంగ్లిష్ భాషల్లో చదవటం, రాయడంలో ప్రావీణ్యం కలిగి ఉండాలి. అలాగే దరఖాస్తు దారుల వయోపరిమితి సెప్టెంబర్ 01, 2024 నాటికి 20 నుంచి 28 సంవత్సరాల మధ్య ఉండాలి. అంటే అభ్యర్థులు తప్పనిసరిగా సెప్టెంబర్ 1, 1996 నుంచి సెప్టెంబర్ 1, 2004 మధ్య జన్మించినవారై ఉండాలి. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు, బీసీ అభ్యర్థులకు మూడేళ్లు, వికలాంగ అభ్యర్థులకు పదేళ్ల వరకు వయోపరిమితిలో సడలింపు ఇస్తారు. ఆసక్తి కలిగిన వారు అక్టోబర్ 28, 2024వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. అఫ్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలి. అప్రెంటీస్ శిక్షణ కాలం ఏడాది ఉంటుంది. ఈ ఏడాది కాలంలో నెలకు రూ.15,000 చొప్పున స్టైపెండ్ చెల్లిస్తారు. లోకల్ ల్యాంగ్వేజ్ టెస్ట్, డిగ్రీ మార్కులు, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామ్ ఆధారంగా ఎంపిక చేస్తారు. సెలక్షన్ ప్రాసెస్‌లో భాగంగా నిర్వహించే లోకల్ ల్యాంగ్వేజ్ టెస్ట్‌ను నిర్వహిస్తారు. పదో తరగతి, ఇంటర్‌లలో తెలుగు మీడియంలో చదివిన వారు లోకల్ ల్యాంగ్వేజ్ టెస్ట్‌కి అర్హులు కాదు. ఈ టెస్ట్‌లో అర్హత సాధించని వారిని అప్రెంటీస్‌గా ఎంపిక చేయబోమని %ఆ్రాజుాదీ% తన నోటిఫికేషన్‌లో పేర్కొంది. అసక్తి కలిగాన వారు ఆఫ్‌లైన్ దరఖాస్తులను వ్యక్తిగతంగా లేదా పోస్టు ద్వారా ఈ కింది అడ్రస్‌కు పంపించవచ్చు.

## యాక్సిడెంట్ బాధితులకు
# అండగా కేటీఆర్..

**తన ఎస్కార్ట్ వాహనంలో ఆసుపత్రికి తరలింపు!**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారిని సకాలంలో ఆసుపత్రికి తరలించి, సాయం అందించారు.



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. తన నియోజకవర్గం సిరిసిల్ల నుంచి హైదరాబాద్ కు వస్తున్నారు. మార్గమధ్యంలో సిరిసిల్ల నుంచి 15 కిలోమీటర్ల దూరంలో జిల్లెల్ల వద్ద జరిగిన యాక్సిడెంట్ ను గమనించారు. వెంటనే స్పందించిన కేటీఆర్, డ్రైవర్‌కు చెప్పి కాన్వాయ్‌ని ఆపించారు. ప్రమాదస్థలిని పరిశీలించి, గాయపడిన వ్యక్తులను తన ఎస్కార్ట్ వాహనంలో సిరిసిల్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్రంగా గాయాలు కావటంతో కేటీఆర్ స్వయంగా అంబులెన్స్‌కు కాల్ చేశారు. స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. వారిని హాస్పిటల్‌ను వేగంగా తరలించే ప్రయత్నం చేశారు. కేటీఆర్ చేసిన పనిని పలువురు ప్రశంసించారు.

## రైల్వే ఉద్యోగాల రాత పరీక్ష
# తేదీలు మారాయోచ్..

**కొత్త షెడ్యూల్ ఇదే!**

దేశ వ్యాప్తంగా ఉన్న పలు రైల్వే జోన్లలో 41 వేలకు పైగా రైల్వే ఉద్యోగాలకు ఇటీవల వరుస నోటిఫికేషన్లు విడుదలైన సంగతి తెలిసిందే. ఈ ఉద్యోగాలన్నింటికీ త్వరలోనే పరీక్షలు నిర్వహించనున్నట్లు గతంలో రైల్వే శాఖ షెడ్యూల్ విడుదల చేసింది. అయితే తాజాగా కొన్ని కారణాల రిత్య పరీక్ష తేదీలను మారుస్తున్నట్లు మరో ప్రకటనల వెలువరించింది..

**న్యూఢిల్లీ :** ఇటీవల రైల్వే మంత్రిత్వ శాఖ వివిధ రైల్వే ఉద్యోగాలకు వరుస నోటిఫికేషన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఉద్యోగాలకు నిర్వహించవల్సిన రాత పరీక్ష తేదీలను నోటిఫికేషన్ సమయంలో వెల్లడించలేదు. ఇటీవల ఆయా జాబ్‌లకు సంబంధించిన రాత పరీక్ష తేదీలను వెల్లడిస్తూ ప్రకటన విడుదల చేసింది. ఈ నేపథ్యంలో ఆయా ఉద్యోగాలకు పోటీ పడే అభ్యర్థులకు ఆ శాఖ ముఖ్య ప్రకటనను జారీ చేసింది. దేశవ్యాప్తంగా రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు పరిధిలోని జోన్లలో వివిధ ఉద్యోగాల నియామక పరీక్షలకు సంబంధించి గతంలో ప్రకటించిన పరీక్ష తేదీలను మార్చుతూ తాజాగా రివైజ్‌డ్ నోటీసును విడుదల చేసింది. తాజా ప్రకటన ప్రకారం.. ఆర్‌పీఎఫ్ ఎస్సై, టెక్నీషియన్, జేఈ రాత పరీక్షల కొత్త తేదీలకు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ పరీక్షలన్నీ నవంబర్, డిసెంబర్ నెలల్లోనే జరుగనున్నట్లు తెలుస్తుంది. పరీక్షలకు 10 రోజుల ముందు అధికారిక వెబ్‌సైట్‌లో ఎగ్జామ్ సిటీ, తేదీ వివరాలు వెల్లడిస్తారు. ఇక 4 రోజుల ముందుగా అడ్మిట్ కార్డు డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం ఇస్తున్నట్లు రైల్వే శాఖ తన ప్రకటనలో వెల్లడించింది. పరీక్షకు ఆధార్ లింక్‌డ్ బయోమెట్రిక్ అథెంటికేషన్ తప్పనిసరి చేసిన సంగతి తెలిసిందే. అందువల్ల పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తమ ఒరిజినల్ ఆధార్ కార్డును తప్పనిసరిగా తమతోపాటు పరీక్ష కేంద్రానికి తీసుకురావాల్సి ఉంటుంది. ఈ మేరకు రైల్వే శాఖ స్పష్టం చేసింది.




**ఆర్‌ఆర్‌బీ రాత పరీక్షల కొత్త తేదీలు ఇవే...** ఆర్‌ఆర్‌బీ అసిస్టెంట్ లోకో పైలట్ (సీబీటీ-1) పోస్టులకు రాత పరీక్షలు నవంబర్ 25, 2024 నుంచి 29 వరకు జరుగుతాయి. ఆర్‌పీఎఫ్ ఎస్సై పోస్టులకు రాత పరీక్షలు డిసెంబర్ 02, 2024 నుంచి 12వ తేదీ వరకు జరుగుతాయి. టెక్నీషియన్ పోస్టులకు రాత పరీక్షలు డిసెంబర్ 18, 2024 నుంచి 29వ తేదీ వరకు జరుగుతాయి. జూనియర్ ఇంజినీర్ పోస్టులకు రాత పరీక్షలు డిసెంబర్ 13, 2024 నుంచి 17వ తేదీ వరకు జరుగుతాయి. కాగా దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని రైల్వే జోన్లలో 18,799 అసిస్టెంట్ లోకో పైలట్ పోస్టులు, 452 ఆర్‌పీఎఫ్ ఎస్సై పోస్టులు, 14,298 టెక్నీషియన్ పోస్టులు, 7951 జూనియర్ ఇంజినీర్ పోస్టులు ఉన్నాయి. మొత్తంగా 41,500 ఖాళీల భర్తీకి రైల్వే శాఖ ఈ నియామక పరీక్షలు నిర్వహిస్తుంది. ఈ పోస్టులన్నింటికీ ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ఇప్పటికే ముగిసిన సంగతి తెలిసిందే. ఎన్‌టీపీసీ, పారామెడికల్, ఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్ పోస్టులకు రాత పరీక్ష తేదీలు త్వరలోనే ప్రకటించనున్నారు. ఇప్పటికే రైల్వే ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆయా ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకుని పరీక్షలకు సీరియస్‌గా సన్నద్ధమవుతున్నారు. రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్ తదితరాల ఆధారంగా ఆయా పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు.

## "బాంబుల" చుట్టూ తెలంగాణ రాజకీయం..

**మంత్రి పొంగులేటి కామెంట్స్‌పై దుమారం..!**

**దీపావళి కంటే ముందే బాంబులు పేలబోతున్నాయన్నారు మంత్రి పొంగులేటి.. అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు ఉండబోతున్నాయన్నారు. అయితే ఇలాంటి ఉత్తుత్తి బాంబులకు భయపడేది లేదని కౌంటర్ ఇచ్చారు కేటీఆర్.**

బాంబుల చుట్టూ తెలంగాణ రాజకీయం.. మంత్రి పొంగులేటి కామెంట్స్‌పై దుమారం..! సౌత్ కొరియా పర్యటనలో ఉన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. సీయోల్ నగరంలో ఉన్న హన్ రివర్ ప్రాజెక్టు సందర్శనకు ఆయన కొంతమంది బృందంతో అక్కడికి వెళ్లారు. నాలుగు రోజులపాటు సాగిన ఈ పర్యటనలో ఆయనతోపాటు




జర్నలిస్టులు, సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల పాల్గొన్నారు. రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుపై ఈ బృందం అధ్యయనం చేసి తిరిగి బయలుదేరింది. అయితే అక్కడే టీవీ9 తో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, కొన్ని ఆసక్తికరమైన సంచలనమైన వ్యాఖ్యలు చేశారు. మూసీ రివర్ ప్రాజెక్టు గురించి మాట్లాడుతూనే.. పొలిటికల్ అంశాలపై బాంబులు పేల్చారు. సౌత్ కొరియా నుంచి హైదరాబాద్‌లో ఫ్లైట్ దిగేలోగా, బీఆర్ఎస్ నేతల అరెస్టులు ఉంటాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశ్నా మంత్రి పొంగులేటి. దీపావళి కంటే ముందే బాంబులు పేలబోతున్నాయన్నారు మంత్రి పొంగులేటి.. అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు ఉండబోతున్నాయన్నారు. ఒకటి నుంచి తొమ్మిది వరకు నిందితుల లిస్ట్ సైతం రెడీ అయిందని, ఒక్కొక్కరుగా అరెస్టు అవుతారంటూ చెప్పారు. దాంతోపాటే పదేళ్ల ప్రభుత్వంలో చేసిన అక్రమాల చిట్టా తయారుగా ఉంది. ఇక లోపలికి వెళ్ళడమే మిగిలింది అంటూ కామెంట్స్ చేశారు. గత రెండు రోజులుగా పొంగులేటి సియోల్ లో చేసిన కామెంట్స్ పై తెలంగాణలో రచ్చ మొదలైంది. ప్రజల్లోనూ ఆసక్తికర చర్చ స్టార్ట్ అయింది. ఇదే సమయంలో భారత్ రాష్ట్ర సమితి నేతలు మాత్రం పొంగులేటివి ఉత్తుత్తి టపాసులు అంటూ కామెంట్ చేయడం మొదలుపెట్టారు. ఇలాంటి ఉత్తుత్తి టపాసులకు భయపడేది లేదని కౌంటర్ ఇచ్చారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీరామారావు. ఏదో కేసు పెట్టి అరెస్ట్ చేస్తారేమో.. చేసుకోండి, అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తామంటూ ఘాటుగా రియాక్ట్ అయ్యారు కేటీఆర్. అంతేకాదు సోషల్ మీడియాలో ఆయన ఫ్లైట్ దిగగానే బాంబులతో స్వాగతం అంటూ బీఆర్ఎస్ నేతలు పోస్టర్లు రెడీ చేశారు. పిఎస్ఆర్ మూసీ బాంబ్, పొంగులేటి 15,0000 వాలా, పొంగులే బాంబ్, మూసీ ముఠాకి స్వాగతం అంటూ సోషల్ మీడియాలో పింక్ బ్యాచ్ వెల్కమ్ చెప్పేందుకు రెడీ అయింది. లక్షా యాభై వేల కోట్ల మూసీ ప్రాజెక్టును సూచిస్తూ గ్రాఫిక్స్ లో ఈ పోస్టర్లు రెడీ చేశారు. పొంగులేటి సౌత్ కొరియాలో ఆల్రెడీ ఫ్లైట్ ఎక్కారు.. ఈరోజు రాత్రి కల్లా హైదరాబాద్‌లో దిగిపోతారు. మరీ ఆయన చెప్పిన బాంబులేవీ ఇక్కడ పేలలేదు అంటూ బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రశ్నిస్తోంది. హైట్ కోసం కొన్ని కాంట్రవర్సీ కామెంట్స్ చేశాడు తప్పా.. అసలు మ్యాటర్ లేదని ఎత్తిపొడుస్తోంది బీఆర్ఎస్.

## 'ఇంజనీరింగ్ కాలేజీల్లో మిగిలిపోయిన సీట్లకు...
# నాలుగో విడత కౌన్సెలింగ్ జరపాలి

**(మొదటిపేజి తరువాయి)** ఆమె పేర్కొన్నారు. అందుకే మిగిలి పోయిన సీట్లను నాలుగో విడత కౌన్సెలింగ్‌లో భర్తీ చేయాలని అధికారులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా చర్యలు తీసుకోలేదని, అందుకే కోర్టు దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు గురువారం హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై కోర్టు ఏ విధంగా స్పందిస్తుందనేది వేచి చూడాలి.





**తెలంగాణ బీఎస్సీ నర్సింగ్ ప్రవేశాల తుది మెరిట్ జాబితా విడుదల.. ప్రకటన వెలువరించిన కాళోజీ హెల్త్ వర్సిటీ**

తెలంగాణలో బీఎస్సీ నర్సింగ్, పోస్ట్ బేసిక్ బీఎస్సీ నర్సింగ్ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన తుది మెరిట్ జాబితాను కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ తాజాగా విడుదల చేసింది. ఈ మేరకు ఎంపికైన అభ్యర్థుల వివరాలను వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీల్లో 2024-25 విద్యా సంవత్సరానికి కన్వీనర్ కోటా సీట్లను భర్తీ చేయనున్నారు. తెలంగాణ ఈఏపీసెట్ 2024లో వచ్చిన స్కోరు ఆధారంగా బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం మార్కులతో పోస్ట్ బేసిక్ బీఎస్సీ నర్సింగ్ సీట్ల ఎంపిక ప్రక్రియ చేపట్టారు. ఇందులో ఎంపికైన వారి వివరాలను వెల్లడించారు.

### నవ వధూవరులను ఆశీర్వదించిన...

## బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ స్వామి





**చిలమత్తూరు (రూరల్) అక్టోబర్ 25 సూర్య న్యూస్ :** బీజేపీ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి తమ్ముడు వివాహానికి కర్ణాటక రాష్ట్రం బాగేపల్లి తాలూకా గడిదం దేవస్థానం నందు వివాహానికి హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ స్వామి వధూవరులను ఆశీర్వదించి దేవాలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ స్వామి మరియు బిజెపి మండల నాయకులు హరి ప్రసాద్ రెడ్డి జనరల్ సెక్రెటరీ వెంకటేష్, టి.శ్రీనివాసులు ,డి .శ్రీనివాసులు లక్ష్మీనారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

### తెదేపా సభ్యత్వ కార్యక్రమాన్ని

## విజయవంతం చేయండి

**తెదేపా మండల అధ్యక్షుడు కోగంటి బాబు**

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 25 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం కంచికచర్ల మండల తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మరియు నందిగామ నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య సూచనలతో మండలంలోని తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈనెల 26వ తేదీ నా మండలంలోని కంచికచర్ల టిడిపి కార్యాలయంలో ప్రారంభిస్తున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు ఒక ప్రకటనలో తెలిపారు గ్రామ పంచాయతీ వార్డు నెంబర్లు పరిధి నుంచి టిడిపిని బలోపేతం చేయడమే ముఖ్య ఉద్దేశం అని కోగంటి అన్నారు అందుకు సభ్యత్వ నమోదు రుసుము 100 రూపాయలు చెల్లించి రసీదు పొందాలని తెలియజేశారు. సభ్యత్వం తీసుకున్న వ్యక్తికి ఐదు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ రూపంలో పార్టీ అందిస్తుందని ఆయన వివరించారు.

### రీ సర్వేలో వచ్చిన భూ సమస్యల

## పరిష్కారం కోసమే గ్రామసభలు

**-తహాశీల్దార్ రమాదేవి**

**మహానంది అక్టోబర్ 25 సూర్య న్యూస్ :** రీ సర్వేలో వచ్చిన భూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ పి.రమాదేవి తెలిపారు.శుక్రవారం




మహానంది మండలం మసీదు పురం గ్రామంలో గ్రామసభను టిడిపి నాయకులు, మండల యూనిట్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గత ప్రభుత్వం లో నిర్వహించిన భూ రీ సర్వేలో లోపాలు ఉన్నట్లు ఈ ప్రభుత్వం గుర్తించి, వాటిని పరిష్కరించడానికి గ్రామసభలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ గ్రామ సభల్లో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరిస్తామన్నారు.ప్రతి సమస్యకి రసీదు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు.6 గ్రామాల్లో రీ సర్వే నిర్వహించడం జరిగిందని, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రీసర్వేలో వచ్చిన భూ సమస్యల వినతులను గ్రామసభలో స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తాహసిల్దార్ కామేశ్వర్ రెడ్డి, ఆర్ఐ సుబ్బారావు, వీఆర్వో మోహన్, టిడిపి నాయకులు ఒంటెద్దు ప్రతాప్ రెడ్డి, అధికారులు,సచివాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా ప్రయోజనాల దృష్ట్యా

## యురేనియం తవ్వకాలు నిలిపివేయాలి

**దేవనకొండ అక్టోబర్ 25 సూర్య న్యూస్:** మండల పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామంలో యురేనియం తవ్వకాల కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి.అని డీఎఫ్ఓ శ్యామల కి




డివిఎంసి సభ్యులు కాకర్ల శాంతి కుమార్ వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో కేంద్ర ప్రభుత్వ యురేనియం తవ్వకాల నోటిఫికేషన్ విడుదల చేసింది దీన్ని ద్వారా గ్రామాల్లో ప్రజలు భయందోళనకు గురువుతున్నారు.అని ముఖ్యంగా ఈ మండలలో హంద్రీ నీవా రైట్ కెనాల్ ప్రాజెక్టు ద్వారా 40 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఇప్పుడిప్పుడే ఈ మండలంలో రైతులు ప్రజలు వ్యవసాయ రంగంలో అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారు. గతంలో ఫాక్షన్ పేరుతో ఈ మండలం కప్పట్రాళ్ల గ్రామం రక్తపుటేరులు ప్రవహించిన పోరుడుగడ్డ ప్రస్తుతం హంద్రీ నీవా ద్వారా చాలా మార్పులు వచ్చాయి వ్యవసాయమే ఆధారంగా జీవితం ప్రశాంతంగా గడుపుతున్నారు. యురేనియం తవ్వకాల ద్వారా వారి జీవనశాలి ఛిన్నాభిన్నం అయి మండలం వ్యాప్తంగా కాలుష్యం ఏర్పడి 400 ఎకరాల రిజర్వు ఫారెస్ట్, వ్యవసాయం మరియు ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుంది, దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తక్షణమే స్పందించి యురేనియం తవ్వకాల పై చేస్తున్న పరిశోధనలు నిలిపివేయాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మల్లె పల్లి రంగుడు,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ పథకాలకు నిధుల కొరత రానివ్వం

**రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు మంత్రి ఎస్.సవితమ్మ**

**పెనుకొండ అక్టోబర్ 25 సూర్య న్యూస్** బీసీ అభ్యున్నతికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని,







వెనుకబడిన తరగతుల సంక్షేమ పథకాలకు నిధుల కొరత రానివ్వబోమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత స్పష్టంచేశారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్ లో ఉన్న తన కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖాధికారులతో శుక్రవారం మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏయే పథకాలు అమలవుతున్నాయి...వాటి పురోగతి ఏ స్థాయిలో ఉందో..? అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులపైనా ఆరా తీశారు. బీసీ భవనాలు, కాపు భవనాల ప్రగతితో పాటు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలపైనా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, బీసీల అభివృద్ధి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎన్నికల్లో బీసీలకు అభ్యున్నతికి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చనున్నామన్నారు. బీసీ సంక్షేమ శాఖలో అమలు చేసే పథకాలను నిధులు కొరత రానివ్వబోమని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బీసీ ఏ కులాల్లోని సంచార జాతుల కోసం చేపట్టబోయే పథకాలు గురించి అడిగి తెలుసున్నారు. సీడ్ పథకంతో సంచార జాతులకు ఎంతో మేలుకలుగుతుందన్నారు. ఈపథకంపై బీసీ ఏలో అవగాహ కల్పించాలన్నారు. బీసీ హాస్టళ్లలో డైట్ బిల్లు కొంత మేర చెల్లించాలని, మిగిలిన బకాయిలను త్వరలోనే చెల్లిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

**26 జిల్లాల్లోనూ డీఎస్సీ కోచింగ్ సెంటర్లు...** ఉద్యోగాల కల్పనలో బీసీ యువతకు వెన్నుదన్నుగా నిలిచే బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా కోచింగ్ నిర్వహిస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. త్వరలో జరగబోయే డీఎస్సీ పరీక్షకు సంబంధించి, 26 జిల్లా కేంద్రాల్లోనూ బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయలేదని, త్వరితగతిన ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. బీసీ స్డడీ సర్కిళ్ల ద్వారా అన్ని ప్రవేశ పరీక్షలకు కోచింగ్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. నోటిఫికేషన్లు వచ్చినప్పుడు మాత్రమే కోచింగ్ సెంటర్లు నిర్వహించకుండా, దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ఆయా ఉద్యోగాలు, క్యాడర్ ను బట్టి బీసీ యువతకు కోచింగ్ ఇచ్చే ఆలోచన ఉందన్నారు. ఉద్యోగ, ఉపాధి కల్పనలో బీసీ యువతకు సీఎం చంద్రబాబునాయుడు వెన్నుదన్నుగా ఉంటున్నారన్నారు.

**కేంద్ర పథకాలకు నిధుల కొరత రానివ్వం:-** గత జగన్ పాలన రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లించకపోవడం వల్ల ఎన్నో కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోలేకపోయామని మంత్రి సవిత తెలిపారు. రాబోయే 5 ఏళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వమిచ్చే అన్ని పథకాలనూ వినియోగించుకోడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఏయే కేంద్ర ప్రభుత్వాలకు ఎంతమేర రాష్ట్ర వాటా చెల్లించాలో చెబితే, ఇవ్వడానికి సీఎం చంద్రబాబునాయుడు సిద్ధంగా ఉన్నారన్నారు. బీసీలకు మేలు కలిగే పథకాలకు నిధులు కొరత రానివ్వబోమని మంత్రి సవిత స్పష్టంచేశారు. ఈ సమీక్షా సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్, డైరెక్టర్ మల్లికార్జున, గురుకులాల కార్యదర్శి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

### గోనెగండ్ల మండల...

## తెదేపా కన్వీనర్ ఎవరు..!

**కన్వీనర్ పదవి పై ఎక్కడ చూసినా ఎమ్మెల్యే ఎవరి పేరు ప్రకటిస్తారోరని చర్చలు..?**

**రేపు మండల కన్వీనర్ కోటపై నీగ్గు తేల్చుతున్న ఎమ్మెల్యే..!**

**మరోసారి మైనార్టీ వైపే ఎమ్మెల్యే చూపా..?**

**మరోవైపు బీసీ సామాజిక వర్గానికి ఇవ్వాలని మరో వర్గం..?**

**ఎమ్మెల్యే నోట ...కన్వీనర్ గా ఏ కార్యకర్తకు పేరు వస్తుందో..!**


**గోనెగండ్ల అక్టోబర్ 25 సూర్య న్యూస్** మండల కేంద్రంలో మండల కన్వీనర్ పదవీ పై నేతల్లో గుబులు పట్టింది.ఈసారి బీసీ వర్గానికి చెందుతుందా..లేక మరోసారి మైనార్టీ




దక్కుతుందా... ఎమ్మెల్యే నోట తెలుగు తమ్ముళ్లు ఎవరి పేరు వస్తుందోనని వేచి చూస్తున్నట్లు విశ్వసనీత సమాచారం యువతకు ప్రాధాన్యతను ఇస్తారా...లేక సీనియర్లకు ఇస్తారా అనే విషయం నాయకుల్లో చర్చలు జరుపుతున్నారు. రెడ్డి సామాజిక వర్గం చెందిన కొందరు పేర్లు రాగా..మైనార్టీలో మరోసారి దక్కుతుందని మరికొందరు చర్చించినట్లు తెలిపారు.ఏ సామాజనికి వర్గానికి వరిస్తుందో వేచి చూద్దాం.

## రైతు సేవా కేంద్రంలో పంటల సస్య రక్షణపై శిక్షణ

**గుంతకల్లు అక్టోబర్ 25 సూర్య న్యూస్ :** పట్టణంలోని రైతు సేవా కేంద్రం నందు ఆర్.ఎస్.కే క్షేత్రస్థాయి సిబ్బందికి పంటల సస్య రక్షణపై శిక్షణా కార్యక్రమాన్ని



నిర్వహించారు. క్రాఫ్ లైఫ్ సిస్టమ్ అనే ఆన్ లైన్ యాప్ యొక్క ప్రాముఖ్యత అప్లికేషన్ ఉపయోగించటం ఎలా అనే అంశాలపై ఆత్మా పిడి మద్దిలేటి తెలియజేశారు. వేరుశెనగ ,కంది ఇతరత్ర పంటల్లో వచ్చే చీడపీడలు పురుగుల కారణంగా కలిగే నష్టాలు, వాటిని గుర్తించటం వంటి అంశాలను ప్రయోగాత్మకంగా వివరించారు. మండల వ్యవసాయ అధికారిణి కే స్వాతి మరియు డిఆర్సీ ఏఈఓ ప్రసాద్, విఏఏలు, విహెచ్ఎలు, విఎస్ఓలు, ఎంపీఈవోలు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతికి రైల్వే లైన్ రాష్ట్రానికి భారీ ప్రోత్సాహం

**:ఎంపి కేశినేని శివనాథ్**

**ప్రధాని మోదీ, కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, సీఎం చంద్రబాబు లకు ధన్యవాదాలు**


**విజయవాడ అక్టోబర్ 25 సూర్య న్యూస్** కేంద్రమంత్రి వర్గంలో ఏపీకి ప్రాధాన్యత కల్పిస్తూ అమరావతి రైల్వే లైన్ కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపినందకు ప్రధాన మంత్రి



నరేంద్రమోదీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు, ఇందుకోసం కోసం కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.రాజధాని ప్రాంతానికి దేశంలోని పలు ప్రాంతాలతో కనెక్టివిటీ పెరిగే విధంగా రూ.2,245 కోట్లతో 57 కిలో మీటర్ల రైల్వే లైన్ కు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలపటం రాష్ట్రానికి భారీ ప్రోత్సాహమన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నెరవేర్చుకుంటున్నారన్నారు.రాజధాని నిర్మాణం కోసం కేంద్రం రూ.15 వేల కోట్లు ప్రకటించటం, ఇప్పుడు రూ.2,245 కోట్లతో అమరావతి కి రైల్వే లైన్ కి గ్రీన్ సిగ్నల్ ఇవ్వటం శుభపరిణామని పేర్కొన్నారు.అమరావతితో పాటు వెనుకబడిన ప్రాంతలైన మైలవరం, నందిగామ కూడా కలిసే విధంగా ఈ రైల్వే లైన్ వుండటం ఆ ప్రాంత అభివృద్ధి కి దోహదపడుతుందన్నారు.సీఎం చంద్రబాబు కృషి, ప్రధానమంత్రి మోదీ సహకారంతో అమరావతి నిర్మాణం, రాష్ట్రాభివృద్ధి పురోగమనంలో పయనిస్తుందన్నారు.గత వైసిపి ప్రభుత్వం అమరావతి విధ్వంసంతో పాటు అమరావతి రైల్వే లైన్ ను ఐదేళ్లూ పూర్తిగా తొక్కిపెట్టిందన్నారు.సీఎం గా చంద్రబాబు నాయుడు చేసిన కృషి వల్లే కేంద్రంలో ఈ ప్రాజెక్ట్ కి ఆమోదం లభించిందన్నారు.

## కొమారి శీను ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి

**కావలి అక్టోబర్ 25 సూర్య న్యూస్** కావలి రూరల్ మండలం అన్నగారి పాలెం పంచాయతీ వైఎస్సార్ సీపీ నాయకులు కొమారి రాజు సోదరుడు కొమారి శీను అనారోగ్యంతో హాస్పిటల్



నందు చికిత్స పొంది నెల్లూరులోని వారి నివాసం నందు విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా వారి నివాసమునకు వెళ్లి పరామర్శించరు కావలి నియోజక వర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సీపీ నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటాం అని చెప్పారు.అనారోగ్యంగా ఉన్న శ్రీను తొరగా కోలుకొవాలని ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే వెంట వైఎస్ఆర్సీపీ మత్స్యకార నాయకులు కోమరి రాజు,పట్టణ ఫ్లోర్ లీడర్ నారాయణ, కుందుర్తి శ్రీనివాసులు, వైఎస్ఆర్సీపీ నాయకులు ఉన్నారు.

# కోల్డ్ స్టోరేజ్ లో కెకెడి -పిటిపి మెయిన్ లైన్ ఎన్నాళ్ళు

**రైల్వేబడ్జెట్ లో 11ఏళ్లుగా వెయ్యి రూపాయల బడ్జెట్ సిగ్గుచేటు**

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 25 సూర్య న్యూస్** డిప్యూటీ సి ఎం ఒత్తిడి చేసి అనుమతులు సాధించాలి పౌరసంక్షేమసంఘం కూటమిప్రభుత్వంకేంద్ర రాష్ట్రాల్లో అధికారంలో వున్నప్పటికీ కాకినాడ పిఠాపురం మెయిన్లైన్ ప్రతిపాదనలు కోల్డ్ స్టోరేజీలోనే ఉంచడం కేంద్ర బడ్జెట్ లో రూ.వెయ్యి రూపాయల నిధులకు పరిమితమవ్వడం అత్యంత దురదృష్ట కరమని పౌరసంక్షేమ సంఘం కన్వీనర్ సామాజికవేత్త దూసర్ల పూడి రమణరాజు ఒక ప్రకటనలో నిరసన వ్యక్తం చేశారు. అంతులేని జాప్యంవలన రూ.45 కోట్ల అంచనా వ్యయం రూ.1,000 కోట్లకు పెరిగిందన్నారు.అధికార పార్టీ ప్రజాప్రతి నిధులు రాష్ట్రప్రభుత్వం పట్టించుకోక పోవడంవలన కేంద్రం దీన్ని పట్టాలు తప్పిస్తున్నదన్నారు.పోర్టు ఆధారిత ప్రథమ ఓడరేవుగా పారిశ్రామికంగా అన్నిరకాలు గా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉన్న నగరాన్ని ప్రధాన రైల్వే లైన్లోకి తీసుకురాకపోవడం తగదన్నారు. దేశంలో ప్రధానమైన ప్రాంతాలకు వెళ్లే రైళ్లు కాకినాడ నుంచి లేక పోవడంతో ఇతర




ప్రాంతాల నుండి ప్రయాణించాల్సి వస్తోందన్నారు. పిఠాపురం,సామర్లకోట, చంద్రంపాలెం అనుసంధానం గా కాకినాడ రైల్వే లైనును తీసుకువెళ్లేందుకు 21.5 కి.మీటర్ల మేరకు వున్న నాటి రూ.45కోట్ల అంచనా 2014లో రూ.220.30 కోట్లకు 15లో రూ.350 కోట్లకు భూసేకరణ వ్యయంతో రూ.వెయ్యి కోట్లయ్యిందన్నారు. భూసేకరణ వ్యయాన్ని భరించేందుకు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో అప్పటి ప్రభుత్వం అంగీకరించగా రాష్ట్ర విభజనతో ప్రతిపాదనలు దస్త్రాలకు పరిమిత మయ్యాయన్నారు. కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు రాష్ట్ర ప్రభుత్వ ఒత్తిడి లేక నిధుల కేటాయింపు జరగడం లేదన్నారు. 11ఏళ్లుగా రూ.వెయ్యి రూపాయల బడ్జెటివ్వడం శోచనీయ మన్నారు. జిల్లామంత్రి డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గట్టి ఒత్తిడి తెస్తేనే కాకినాడ మెయిన్ లైన్ కలనెర వేరుతుందని ఆ దిశగా ప్రయత్నాలు వుండాలన్నారు.

సూర్య
శనివారం 26 అక్టోబర్, 2024

## ప్రజల ప్రాణాలతో చెలగాటలాడుతున్న

# ఆర్ఎంపీలు..?

**చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు..!**

**పామిడి అక్టోబర్ 25 సూర్య న్యూస్** ఈ మధ్యకాలంలో పచ్చని పల్లె గ్రామాలలో పాక జిల్లాల నుండి పామిడి మండలానికి ఆర్ఎంపీ డాక్టర్ వైద్యం చేస్తామని బట్టల



వ్యాపారస్తుల ప్రతి గ్రామానికి ఒక ఆర్ఎంపీ మాధరి ఎంచుకొని ఇంత జరుగుతున్న చోద్యం చూడటంపై పలు అనుమానాలకు తావిస్తోంది మండల ప్రజలు ఆరోపి స్తున్నారు.వివరాల్లోకి వెళితే గత కొద్దిరోజుల కింద ఎద్దులపల్లి గ్రామానికి చెందిన ఒక పెద్దమనిషి ప్రాణాలు తీసిన ఆర్.ఎం.పి డాక్టర్ మాత్రం మరల వైద్యం చేస్తున్నారు ఇంత జరుగుతున్న అ గ్రామానికి చెందిన ఇద్దరు ఆర్ఎంపీలు ఇష్టారాజ్యంగా వైద్యం చేస్తున్న ఆ డాక్టర్లపై అడిగే నాదుడు లేకుండా పోయాడని ఆ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు పట్టుమని పది రోజుల కిందట గుత్తిలో ఒక జిల్లా అధికారులకు సమాచారం అందిన వెంటనే అక్కడ అధికారులు ఆ క్లినిక్ పై చర్యలు తీసుకున్నారు. ఇక్కడ అధికారులు మాత్రం ఏమాత్రం చర్యలు తీసుకోకుండా ఉండటంపై అనుమానాలకు తావిస్తోంది అంతా అయిపోయిన తర్వాత ఆర్ఎంపీ డాక్టర్లు ప్రాణాలు తీసిన తర్వాత సంబంధిత అధికారులు అయ్యో పాపం అని చేతులు దులుపుకుంటున్నారు కానీ ముందుగానే నిబంధనలకు విరుద్ధంగా నడుచుకున్నటువంటి డాక్టర్లపై చర్యలు తీసుకోకుండా ఉండన్నారని ప్రజల ఆరోపిస్తున్న ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలు కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఇంకెన్నాళ్లు దుమ్ము,ధూళి

# బతుకులు..!

**తల్లడిల్లుతున్న మిర్యాలగూడ ప్రజలు**

**ఏళ్లు గడుస్తున్న కానరాని రైస్ మిల్లుల కాలుష్య నివారణ**

**రైస్ మిల్లుల దుమ్ము,ధూళి,వాయువు,జల కాలుష్య మధ్యనే జీవితాలు తీవ్ర అవస్థలు**

**మిర్యాలగూడ టౌన్ అక్టోబర్ 25 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పట్టణం సాగర్ రోడ్ లో ఉన్న పార్ బాయిల్స్ రైస్ మిల్లులలో ఏళ్లు గడుస్తున్న దుమ్ము,ధూళి, వాయువు,జల



కాలుష్య నివారణ ఊసే లేదు. పట్టణంలో జనవాసమైన ప్రకాష్ నగర్,బాపూజీ నగర్, కాలనీ ప్రజలు బాధపడుతూ, అవస్థలు పడుతున్నారు.రోడ్డు మీదుగా మిర్యాలగూడ వైపు



వస్తూ వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మిర్యాలగూడ పట్టణానికి చుట్టూ ఉన్న ఈరోడ్లు ప్రజలకు ముచ్చమటలు పట్టిస్తున్నాయి. జనవాసమైన ప్రకాష్ నగర్, బాపూజీ నగర్ ప్రాంతంలోని మిల్లులు కాలుష్య నియంత్రణ లేవి చేపట్టలేదు. దీంతో కాలనీవాసుల ఇళ్లపై,ఆరేసిన బట్టలు,నీళ్లలో, తాగునీటిలో దుమ్ము,ధూళి పడుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో ప్రజలు శ్వాస కోస వ్యాధులకు గురవుతున్నారు.కంటిచూపు మందగిస్తుంది.వ్యాధులు బారిన పడి అప్పుల పాలవుతున్నారు.మరి కొందరు మృత్యు పాలవుతున్నారు. పంట పొలాల మధ్య ఉన్న మిల్లులతో దిగుబడి పడిపోతుందని రైతుల ఆరోపిస్తున్నారు.కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టేలా అధికారులు ఆదేశించాలని ప్రజలు కోరుతున్నారు.

## సోమందేపల్లి ఎస్ సి ఏ

# విజేతగా ఎలెవెన్స్ టీం

**సోమందేపల్లి అక్టోబర్ 25 సూర్య న్యూస్** మండల కేంద్రంలో నెల రోజుల నుండి జరిగిన క్రికెట్ టోర్నమెంటులో శుక్రవారం ఫైనల్ జరిగింది,ఎస్ సి.ఏ,ఆధ్వర్యంలో



నార్వహించిన టోర్నమెంటులో శుక్రవారం థలా వర్సెస్ సో మందేపల్లి ఎలెవెన్స్ తలపడ్డా యి, నిర్ణిత 16 ఓవర్లలో మొదట బ్యాటింగ్ చేసిన థలా ఎలెవెన్స్ జట్టు 74 పరుగుల కు ఆల్ ఔట్ ఐంది,లక్ష్య



ఛేధనకు దిగిన సోమందేపల్లి ఎలెవెన్స్ జట్టు 12.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 75 పరుగులు చేసి విజేతగ నిలిచారు,ఈ టోర్నికి ముఖ్య అతిథులుగ విచ్చేసిన హిందు పురం పార్లమెంటు తేదేపా కార్యదర్శి నీరుగంటి చంద్రా,తోగట వీర క్షత్రీయ సంఘం అద్యక్షుడు సిసి హరి విజేతల కు, రన్నర్స్ కు కప్పులు అందించారు,ఎలాంటి అవాంఛనియ సంఘటనలు జరగకుండా టోర్ని నిర్వహించినందుకు నిర్వాహకులైన జబీ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ కార్యదర్శి నీరగంటి చంద్రశేఖర్, తొగట వీర క్షత్రియ సంఘం అధ్యక్షులు సిసి హరి,టీడీపీ పట్టణ అద్యక్షులు వడ్డి సూరి, సోమందేపల్లి మండలం పాత్రికేయులు, సోమందేపల్లి క్రికెట్ అభిమానులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# దోచుకుంటూ ఉంటే సహించేది లేదు

**కావలి వైసీపీ ఇన్చార్జ్,,మాజీ ఎమ్మెల్యే హాట్ కామెంట్స్...కిక్కిరిసిన కలెక్టరేట్...ఏడు నియోజకవర్గాల ఇన్చార్జిలతో కాకాని ర్యాలీ**

**ప్రజలు ఎదుర్కొంటున్న ఇసుక సమస్యపై కలెక్టరేట్ ను ముట్టడించిన వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు**

**ఒక్క పిలుపుతో కదిలిన ఏడు నియోజకవర్గాల వార్డ్ ఇన్చార్జిలు వైఎస్సార్సీపీ నాయకులు**

**విఆర్సీ సెంటర్ వద్ద బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వైసీపీ ఎమ్మెల్యేలు**

**అనంతరం విఆర్సి సెంటర్ నుండి నెల్లూరు కలెక్టరేట్ వరకు ర్యాలీ ...సామాన్యులకు అందని ఇసుక అంటూ నినాదాలు**

**ఏ నోట విన్న మేము జగనన్నకే ఓటు వేసాము...ఇది ఎలా సాధ్యం,, టిడిపి గెలవడం ఏంటీ అనే ప్రశ్న వినిపిస్తుంది**

**నెల్లూరు అక్టోబర్ 25 సూర్య న్యూస్ :** నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉచిత ఇసుక




అందిస్తామని సిఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చి, మోసం చేయడాన్ని నిరసిస్తూ, చేపట్టిన ధర్నాకు భారీగా తరలివచ్చి మద్దతు తెలిపిన ప్రజలు.శుక్రవారం నెల్లూరు నగరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులర్పించి, ఉచిత ఇసుక అందించా లంటూ నినాదాలతో నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు సాగిన భారీ ర్యాలీలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జిలు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, వేలాది గా తరలివచ్చిన వైయస్సా ర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. అనంతరం నియోజకవర్గ ఇన్చార్జ్ ఆనం మాట్లాడుతూ దెబ్బకు దెబ్బ ప్రతీకారం తీర్చుకుం టామని అన్నారు.. ప్రజలకు ఉచిత ఇసుక అందించకపోతే పోరాడుతామని తెలిపారు. అనంతరం సుళ్ళూరు పేట మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలను అమలు చెయ్యక పోగా ప్రజల పై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారు అని మండిపడ్డారు...అనంతరం కావలి



ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ దోచుకుంటూ ఉంటే సహించేది లేదు అని హెూట్ కామెంట్స్



చేసారు.. అలాగే కావలి నీ అభివృద్ధి చేస్తే సహకరిస్తము అని ప్రజలను ఇబ్బంది గురి చేస్తే సహించేది లేదన్నారు...అలాగే కందుకూరు ఎంఎల్ఏ బుర్ర మధు సుధన్ మాట్లాడుతూ కందుకూరు ప్రాంతాలలో టీడీపి నాయకులు ఇసుక కుప్పలు కుప్పలుగా చేసి అమ్మేస్తున్నారు అని ఆరోపించారు.ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి గౌతంరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ సమస్యలు పై పోరాడితే బావుంటుందని ప్రజలు



అధికారులు ఇచ్చింది కక్ష సాధింపు చర్యలు చేస్తారని కాదని తెలిపారు.. ప్రజలకు ఇచ్చిన హామీలు చేసి ప్రజల మనసు లో స్థానం పొందాలని ఆయన కోరారు.. ప్రజలకు ఉచిత ఇసుకతో పాటు, దోపిడీ నీ అరికట్టాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇసుక సమస్యపై కలెక్టర్ కి వినతి పత్రాలు అందించారు.. కలెక్టర్ కార్యాలయం ను ముట్టడించే కార్యక్రమానికి పిలుపునిచ్చిన సర్వేపల్లి మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి నెల్లూరు జిల్లా ఇన్చార్జి పిలుపు మెరుపు వర్గాల ఇంచార్జ్ లు వైఎస్సార్సీపీ నాయకులు భారీగా విఆర్సి సెంటర్ వద్ద చేరుకొని అక్కడ ఉన్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు నివాళులర్పించిన అనంతరం ర్యాలీగా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఏడు నియోజకవర్గాల వైఎస్ఆర్సీపీ నాయకులు,కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు..

## రబీ కింద వేసుకున్న పంట పొలాలను పరిశీలించిన

# మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు

**దేవనకొండ అక్టోబర్ 25 సూర్య న్యూస్:** మండల పరిధిలోని కప్పట్రాళ్ల,నెల్లిబండ గ్రామాల రబీ కింద వేసుకున్న వేరుశనగ తదితర పంటలను వ్యవసాయ అధికారి సురేష్ బాబు మరియు మాధురి, హేమలత పంట పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేరుశనగ



పంటలో పురుగు ఎక్కువగా ఉన్నప్పుడు ఆకుపచ్చ పురుగు మరియు లద్దపురుగు ఎక్కువగా వస్తుంది అందువలన దాని నివారణకు క్లోరో పెరి పాస్ 2.5%ఎత్రీ% మరియు మోనోపాస్ 2.0 ఒక లీటర్ వాట్ కలుపుకొని స్ప్రే చేస్తే పురుగు ఉధృతి తగ్గుతుంది ఈ విధంగా పంటలో సస్యరక్షణ పద్దుల పాటిస్తే మరియు సేంద్రియలు ఎరువులు ఎక్కువగా వాడుకోవాలి ఈ విధంగా చేస్తే వేరుశనగలు పంట లోఎక్కువ దిగుబడి తీయవచ్చు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శివలింగ ,రాజశేఖర్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి త్రో బాల్ పోటీలకు...

# ఎంపికైన సెయింట్ ఫ్రాన్సిస్ విద్యార్థులు

**పోలవరం అక్టోబర్ 25 సూర్య న్యూస్ :** రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు పోలవరం మండలంలోని సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని స్కూల్ హెచ్ఎం టీనా కొరియా కోస్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



ఇటీవల ఏలూరులో జరిగిన జిల్లాస్థాయి త్రో బాల్ ఎంపిక పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందున రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం టీనా కొరియా కోస్ తెలిపారు.ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు నాగేశ్వరరావు,రాజు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మళయప్ప అలంకరణ గరుడ వాహన సేవలో వైకుంఠ శ్రీనివాసుడు

## అంగరంగ వైభవంగా వాడపల్లి వెంకన్న బ్రహ్మోత్సవాలు

**ఆత్రేయపురం అక్టోబర్25 సూర్య న్యూస్:** పచ్చని కోనసీమలో గోదావరి నది ఒడ్డున గౌతమి పాయ నందు వాడపల్లి గ్రామం














లో శ్రీ మహావిష్ణువే వెంకటేశ్వర స్వామి వారు స్వయంభూ వెలిసారు. భక్తుల పాలిట కొంగు బంగారంగా విలసిలుతున్న వెంకన్న బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా మొదలయ్యా యి. ఏడువారాల వెంకన్నకు జరిగే బ్రహ్మోత్సవాలను చూడడానికి భారీ సంఖ్యలో భక్తులు చేరుకుంటారు.చందన స్వరూపుడైన ఏడువారాల వెంకన్న స్వామి బ్రహ్మోత్సవాలు తిలకించేందుకు భక్తులు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. వాడపల్లికి పోటెత్తిన భక్తులతో పండుగ వాతావరణం నెలకొంది. బ్రహ్మోత్సవాల సందర్భం గా తొమ్మిది రోజుల పాటు వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేతవెంకటేశ్వర స్వామి వారు విశేష పూజలు, ప్రత్యేక సేవలు అందుకోనున్నారు.

**కలియుగ దైవం వాడపల్లి ఎర్రచందన:-** స్వరూపుడు మనసులో కోరుకుని ఏడు వారాలు చేస్తే చాలు కోరిన కోర్కెలు తీర్చే కలియుగ దైవంఏడువారాల గోవిందుని ఆలయంలో అంగరంగ వైభవంగా 12వ వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. శుక్రవారం ఐదవ రోజు కార్యక్రమం లో భాగంగా ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు దంపతులు ఆధ్వర్యంలో, మండల టిడిపి అధ్యక్షులు (గబ్బర్ సింగ్) ముదునూరి వెంకటరాజు దంపతులు, లోల్ల సర్పంచ్ కాయల జగన్నాథం దంపతులు పాల్గొని, స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. సాయంత్రం పూజా కార్యక్రమాలు జరిపించారు. ముందుగా గౌతమీ గోదావరిలో స్వామివారికి గంగాజలాన్ని గోవిందా గోవిందా అంటూ భక్తు లు స్వరాలతో మేళా తాళాలతో తీసుకొచ్చారు. పంచామృతాల తో స్నానం చేయించారు. అనంతరం ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి సంకల్పము విశ్వక్సేన పూజ, పుణ్యాహవ చనము, పంచామృత మండపారాధన, శోభాయాత్రగా గోదావరీ నదీ జల సంగ్రహణ, మహాస్నపనము, ప్రధాన హెూమములు, లక్ష కుంకుమార్చన, నీరాజన మంత్రపుష్పము లు, స్వామివారికి సమర్పించారు. సాయంత్రం 5:01 ని.లకు స్వస్తి వచనము,ప్రధాన హెూమములు,మహాలక్ష్మీ మూలమం త్ర పూర్వక మహాలక్ష్మీ హెూమము, దిగ్దేవతా బలిహరణ, నీరా జన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ,రాత్రి 7:01 ని"లకు మళయప్ప అలంకరణతో గరుడవాహన సేవ,మొదల గు, కార్యక్రమాలు, అత్యంత వైభవంగా అర్చక స్వాములు వేద పండితులు ఘనంగా నిర్వహించారు. అలాగే స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని భక్తులకు ప్రత్యేక బస్సులు, ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తులకు మంచి సౌకర్యాలు, కల్పించారు. ఈనెల 21 నుంచి 29 వరకు వాడపల్లి దేవస్థానంలో జరిగే అష్టోత్తర పూజలు కళ్యాణములు మొదలగు ఆర్జిత సేవలు నిర్వహించబడవని ఆలయ డిప్యూటీ కమిషనర్ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా అన్ని ఏర్పాట్లు చేశారు ఆలయ అధికారులు. వాడపల్లి వెంకన్న ఆలయం విద్యుత్ కాంతులతో ధగధగా మెరిసిపోతోంది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు. అలాగే ఆలయం వారి ఏర్పాటు చేసిన వివిధ సంస్కృతి నాట్యము. దేవా నీ దేవతల, స్వరూపాల ప్రదర్శనలు, వచ్చిన భక్తులను ఆకట్టుకున్నాయి.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### ఆత్రేయపురం మండల డిప్యూటి తహాశీల్దార్‌గా
# రామచంద్ర మూర్తి



**ఆత్రేయపురం అక్టోబర్25 సూర్య న్యూస్:** మండల డిప్యూటి తహాశీల్దార్ గా రాపాక దుర్గా రామచంద్రమూర్తి బాధ్యతలు స్వీకరించారు. ఈయన కొత్తపేట తహాశీల్దార్ ఆఫీసు నుండి బదిలీ పై వచ్చారు. ఇంతవరకు ఇక్కడ పని చేసిన మహమ్మద్ ఇస్మాయిల్ అంబాజీపేట సివిల్ సప్లయ్ డిప్యూటి తహాశీల్దార్ గా బదిలీ పై వెళ్ళారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యతలు స్వీకరించిన రెవెన్యూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు .డిప్యూటీ తహసీల్దార్ బాధ్యతలు స్వీకరించిన రామచంద్ర మూర్తి ని తహసీల్దార్ రాజేశ్వరరావు , ఆఫీసు సిబ్బంది , వీఆర్వోలు అభినందనలు తెలిపారు.

### ఆహ్లాదకరంగా బోటు క్లబ్
# ఉద్యానవనం అభివృద్ధి

:ఎమ్మెల్యే నానాజీ

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 25 సూర్య న్యూస్** బోటు క్లబ్ ఉద్యానవనాన్ని ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండే రీతిలో మరింత అభివృద్ధి చేయనున్నట్లు కాకినాడ గ్రామీణ



శాసనసభ్యులు పంతం నానాజీ పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో బోటు క్లబ్ ఉద్యానవనాన్ని పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి పరచాలని కోరుతూ ఎమ్మెల్యే నానాజీకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన నియోజకవర్గ పరిధిలో ఉన్న పార్కులలో బోటు క్లబ్ ఉద్యానవనం అధిక విస్తీర్ణం తో ఉందన్నారు. వాకర్స్ సౌలభ్యం కోసం బెంచీలు సమకూర్చడం జరిగిందన్నారు. ఇటీవల పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను కలిసి బీచ్ ఫెస్టివల్ నిర్వహించమని కోరగా వారు సానుకూలంగా స్పందించారని అన్నారు. పట్టణ ప్రముఖులతో బీచ్ ఫెస్టివల్ ను అత్యంత ఘనంగా నిర్వహించనున్నామని అన్నారు. బోటు క్లబ్ ఉద్యానవనం అభివృద్ధి విషయమై పర్యాటక శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని నానాజీ హామీనిచ్చారు. చింతపల్లి సుబ్బారావు, రవిశంకర్ పట్నాయక్, ఓం నమశ్శివాయ, రాజా తదితరులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

# బస్ డిపో వద్ద ఈయు కార్మికుల ధర్నా



**జగ్గయ్యపేట అక్టోబర్ 25 సూర్యన్యూస్** జగ్గయ్యపేట బస్సు డిపోలో అసిస్టెంట్ మేనేజర్ నియంత్రత్వ, నిరంకుశ, ఏకపక్ష ధోరణికి నిరసనగా మరియు ఉద్యోగస్తులను జంతువులతో పోలుస్తూ నోటికి వచ్చినట్లు దూషిస్తున్న విషయాలపై డిపో మేనేజర్ వైఖరిని నిరసిస్తూ,డిపోలో జరుగుతున్న అనేక అవినీతి అక్రమ ఆరోపణలను వ్యతిరేకిస్తూ ఎంప్లాయిస్ యూనియన్ (ఈయూ) శుక్రవారం డిపోలో ధర్నా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షులు కల్యాణం కృష్ణారావు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పసుపులేటి శ్రీనివాసరావు,డిపో కార్యదర్శి ఆనంద్, డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సాంబశివరావు,జిలాని అధిక సంఖ్యలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం విజయవాడ సెక్యూరిటీ విజిలెన్స్ అధికారికి,డిపోలో జరుగుతున్న అవినీతి,అక్రమాలపై విచారణ జరిపి భాద్యులపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా వినతి పత్రం సమర్పించారు.

### మరవకొత్తపల్లి లో సీజనల్ వ్యాధులులపై
# అవగాహనా సదస్సు

**చిలమత్తూరు అక్టోబర్ 25 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని మరవకొత్తపల్లి గ్రామం లో వైద్య అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం హౌస్ టూ హౌస్ ఫీవర్ సర్వే లో



బాగంగా విలేజ్ హెల్త్ క్లినిక్ నందు సీసనల్ వ్యాధులు మలేరియా ,డెంగ్యూ ,చికున్ గునియా ,ఫైలేరియా వంటి వ్యాధుల పట్ల అవగాహన కల్పించడం జరిగింది.అందులో భాగంగా ప్రజలు విష జ్వరాలకు బలి కాకుండా ఇంటి చుట్టుపక్కల మురుగునీరు నిల్వ ఉంచకుండా జాగ్రత్త వహించాలని, నీటిని నిల్వ చేసే పాత్రలను శుభ్రపరిచి వాటిపై మూతలు ఉంచాలని,దోమల నియంత్రణ మందులు మరియు దోమతెరలు ఉపయోగించాలని,దోమకాటు బారిన పడకుండా పొడుగు దుస్తులను ధరించాలని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఒక రోజుకు మించి తీవ్ర జ్వరంతో బాధపడుతుంటే డాక్టర్ను సంప్రదించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అక్కడ ఉన్న వైద్య సిబ్బంది తెలియజేయడం జరిగింది. మలేరియా,డెంగ్యూ లక్షణాలు ఉన్నవారికి విలేజ్ క్లినిక్ నందు మలేరియా మరియు డెంగ్యూ రాపిడ్ టెస్టులు చేయడం జరిగింది. ఇందులో భాగంగా విలేజ్ హెల్త్ క్లినిక్ వైద్య సిబ్బంది మ్మెలప్పా ఏం ఎల్ హెచ్ పి.నరేష్ , ఆశా కార్యకర్త ప్రమీలమ్మ పాల్గొనడం జరిగింది.

# ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా పనులు చేయండి

:ఏపీవో నాగరాజు నాయుడు

**పామిడి అక్టోబర్ 25 సూర్య న్యూస్** పామిడి పట్టణంలో పంచాయతీ కార్యాలయ సిబ్బందితో ఏపీవో నాగరాజు నాయుడు, ఈవో ఆర్ డి గ్రామంలో ప్రజలకు ఏమాత్రం



ఇబ్బంది కలిగించకుండా ప్రతిరోజు టాకులు శుభ్రం చేయుట పంచాయితీ గుత్తలు కచ్చితంగా వసూలు చేయాలన్నారు. ఎందుకంటే గతంలో 50 శాతం వసూలు చేసి వదిలేసారు ఇప్పుడున్న ఈవో గోపాల్ నీకు అన్ని విధంగా సహకరించి నీ కండగా ఉంటాడు కచ్చితంగా ఈసారి అవుట్ టాక్స్ గాని పంచాయతీకి ఏవైనా ఆదాయం వచ్చే విధంగా కచ్చితంగా పనిచేయాలని ఆదేశించారు.ఎందుకంటే నీకు జీతాలు కావాలన్నా పట్టణాల అభివృద్ధి చేయాలన్న టాక్స్ రూపంలో వస్తేనే అన్ని విధాల అభివృద్ధి చేస్తామని తెలియజేశారు ఈవో గోపాల్ మాట్లాడుతూ మాట్లాడుతూ అవుట్ టాక్స్ చేసి అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం

**మహబూబాబాద్ అక్టోబర్ 25 సూర్య న్యూస్:-** బయ్యారం మండల శాఖ ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలలను సందర్శించి 19 ఫారం పంపిణీ చేశారు.టీచర్ ఎమ్మెల్సీగా శ్రీపాల్ రెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిఆర్టీయుటిఎస్ జిల్లా అధ్యక్ష సంకా బద్రి నారాయణ కోరారు. బుధవారం బయ్యారం పరిధిలోని జడ్పీహెచ్ఎస్ బాయ్స్ , గర్ల్స్ కేజీబీవీ జీకేపేట, ప్రభుత్వ జూనియర్ కళాశాల, వెంకటాపురం, ఉప్పలపాడు, బాలికల ఉన్నత పాఠశాల, రంగాపురం యుపిఎస్ తదితర పాఠశాలలో ఓటర్ నమోదు అవగాహన కల్పించి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మండల శాఖ అధ్యక్షులు గుగులోత్ మోహన్ నాయక్ ప్రధాన కార్యదర్శి నీలం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ ముఖ్య అతిధుగా హాజరై మాట్లాడుతూ రాబోయే టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్టీయు టి ఎస్ అధికారిక అభ్యర్థి,రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేయుచున్న పింగిలి శ్రీపాల్ రెడ్డి ని




గెలిపించడం ద్వారా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించుకుందాము అన్నారు. గతంలో మెరుగైన పిఆర్సి ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంపు పిఆర్టీయు కృషి మూలంగానే సాధ్యమైందన్నారు. ప్రమోషన్లు బదిలీలు వేలాది సంఖ్యలో కల్పించిన ఘనత పి ఆర్ టి యు టి ఎస్ కే దక్కింది అన్నారు. మోడల్ స్కూల్,కేజీబీవీ లలో బదిలీలు జరిపించడంలో శ్రీపాల్ రెడ్డి కృషి ఎనలేనిదని తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయ ఆధ్వర్యంలో పెండింగ్ సమస్యల సాధన మరియు పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ కోసం పోరాట కార్యక్రమాలు రూపొందిస్తున్నామ న్నారు. రాబోయే కాలంలో అట్టి ఉద్యమ కార్యచరణకు ఉద్యోగ ఉపాధ్యాయలందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు యద్దనపూడి గాయత్రి, మారుపాక రమేష్, పృధ్వీ రాజు, సునీత, రామారావు, నరసింహారావు, మోత్కూరు వెంకటేశ్వర్లు, ఇస్లాం శీను, బి. సుధాకర్ తదితర బాధ్యులు పాల్గొన్నారు.

# ఆత్రేయపురం మండల ఆర్ఐ గా ఎమ్ భాను



**ఆత్రేయపురం అక్టోబర్25 సూర్య న్యూస్:** మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా ఎమ్ భాను శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన రామచంద్రాపురం ఆర్డీవో ఆఫీసు నుండి బదిలీ పై వచ్చారు.ఇంతవరకు ఇక్కడ ఆర్ ఐ గా పని చేసిన డి భవాని కొత్తపేట తహసీల్దార్ ఆఫీసు కి బదిలీ పై వెళ్ళారు. క్రొత్త గా బాధ్యతలు స్వీకరించిన భాను రెవెన్యూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆయన అన్నారు.బాధ్యతలు స్వీకరించిన భాను ని తహసీల్దార్ టి ఆర్ రాజేశ్వరరావు , ఆఫీసు సిబ్బంది , వీఆర్వోలు అభినందించారు.

### మద్యం దుకాణాన్ని ఊరు చివరన
# ఏర్పాటు చేయాలి : ఏఐఎస్ఎఫ్

**దేవనకొండ అక్టోబర్ 25 సూర్య న్యూస్:** విద్యార్థులకు ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా ఉన్న, మండల కేంద్రమైన నూతనంగా ప్రారంభించిన మద్యం షాపును



ఊరి చివరన ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కె.భాస్కర్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు బి.రవి లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏఐఎస్ఎఫ్ – ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మద్యం దుకాణం వలన విద్యార్థులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వినతిపత్రం రూపంలో పత్తికొండ ఎక్సైజ్ సీఐ కి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రము దేవనకొండ నందు కర్నూలు – పత్తికొండ రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణం దగ్గరలోనే కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం మరియు ఎఫ్ ఆర్ హై స్కూల్ నిర్వహిస్తున్నారని తెలిపారు. తద్వారా మద్యం షాపు ఏర్పాటు చేయడం వలన విద్యార్థులు, టీచర్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందన్నారు. విద్యార్థులకుప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో విద్యార్థులను వారి తల్లిదండ్రులను సమీకరించి పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘం నాయకులు మధు, సురేంద్ర, భరత్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

### అఖిల భారత పశుగణన...
# ఆంధ్రప్రదేశ్ అనే కార్యక్రమం

**కొవ్వూరు అక్టోబర్ 25 సూర్య న్యూస్ :** కొవ్వూరు నియోజకవర్గం లోని చాగల్లు మండలంలో ఉన్న చాగల్లు గ్రామ పంచాయతీ లోని ప్రభుత్వ పశువుల హాస్పిటల్ లో



ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వారిచే నిర్వహించిన 21వ అఖిల భారత పశుగణన ఆంధ్రప్రదేశ్ అనే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చాగల్లు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాదెల్ల శ్రీరామ్ చౌదరి ,మాజీ ఏయంసి ఛైర్మెన్ ఆళ్ల హరిబాబు ,కరుటూరి సతీష్ ,జనసేన నాయకులు మిరియాల సతీష్ ఇంటి వీరబాబు , కడప కుమార్ రాజు ,బిజెపి నాయకులు గ్రంధి రాంబాబు మరియు పాడి రైతులు, కూటమి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### 24 నాలుగు గంటల్లో అర్జీలు పరిశీలించకపోతే
# కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ హెచ్చరిక

**పాడేరు అక్టోబరు 25సూర్య న్యూస్:** అర్జీదారుల నుండి స్వీకరించిన అర్జీలను శాఖాధికారులు ఇరవై నాలుగు గంటలల్లో వెబ్సైట్లో పరిశీలించక పోతే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ హెచ్చరించారు. సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యలు పరిష్కార వేధికలో 166 ఫిర్యాదులను స్వీకరించారు. జాయింట్



కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ్, ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్ తో కలిసి వివిద మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. సమస్యలనుపరిష్కరించడానికి సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారుల వినతుల పరిశీలన చేయకపోతే షోకాజ్ నోటీసులు జారీ చేస్తామన్నారు. ఫిర్యాదులు పరిష్కారానికి అధికారులు జవాబుదారీగా ఉండాలని అన్నారు. రహదారుల నిర్మాణాలు, సిసి రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యలు, అటవీ హక్కు పత్రాలు, ఉపాధి అవకాశాల కోసం ఎక్కువగా ఫిర్యాదు అందాయి.చింతపల్లి మండలం బెన్నవరం గ్రామానికి చెందిన గోమంగి సుబ్బారావు, పాంగి రాజారావు తదితర 40 మంది గిరిజన రైతులు అటవీ హక్కు పత్రాలు మంజూరు చేయాలని కోరారు. పాడేరు మండలం కించూరు పంచాయతీ సర్పంచ్ వంతాల రాంబాబు గొండెలి గ్రామం నుండి వయా కించూరు మీదగా పెదకోడాపల్లి వరకు బిటి రోడ్డు నిర్మించాలని వినతిపత్రం సమర్పించారు. జి.కె. వీధి మండలం దారుకొండ పంచాయతీ దారపురం గ్రామస్తులు కె. బింగు, జి. కేశవరావు, పి.టిమురు దారపురం గ్రామానికి రోడ్డు నిర్మించాలని దరఖాస్తును అందజేసారు. కొయ్యూరు మండలం నడింపాలెం పంచాయతీ గాంకొండ గ్రామస్తులు నడిపాలెం మెయిన్ రోడ్డు నుండి గాంకొండ గ్రామం వరకు బి.టి.రోడ్డు నిర్మించాలని కోరారు. ముంచంగిపుట్టు మండలం కించాయిపుట్టు పంచాయతీ తేనెల మామిడి గ్రామస్తులు బరడ పి. ఆర్. రోడ్డు తేనెల మామిడి గ్రమానికి రోడ్డు నిర్మించాలని బి.తిరుపతి , ఎం.సత్తిబాబు వినతిపత్రం సమర్పించారు. చింతపల్లి మండల కేంద్రానికి చెందిన కోమర్తి లక్ష్మణరావు అనే దివ్యాంగుడు మూడు చక్రాల బ్యాటరీతో నడిచే మోటారు సైకిలు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేసారు.ఈకార్యక్రమంలో డి. ఆర్. ఓ. ఎం. పద్మావతి, డి. ఆర్. డి. ఏ .పి.డి. వి. మురళి, గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జి ఉప సంచాలకులు ఎల్. రజని, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇలు జి. డేవిడ్ రాజు, కె. వేణుగోపాల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జమాల్ భాషా, రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందర బాబు వివిద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.39 లక్షలు స్త్రీ నిధి రుణాలు పంపిణి

**పాడేరు అక్టోబర్ 25 సూర్య న్యూస్:** స్త్రీనిధి రుణాలు సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ సూచిం చారు. శుక్రవారం ఐటిడిఎ సమావేశమందిరంలో 39 మంది లబ్ధదారులకు రు.39 లక్షలు చెక్కును పంపిణీ చేశారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ ఏ విధ



మైన వ్యాపారాలు నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ వి.అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డిఆర్డిఏ పిడి వి .మురళి , వెలుగు సిబ్బంది, పలువురు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### చేనేతలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి
# బీసీల కులగణన చేపట్టాలి

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 25 సూర్య న్యూస్** స్థానిక సంస్థలు, పాలక వర్గాలు కూర్పులో చేనేతలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోరింది. స్థానిక వెంకీ రెసిడెన్సీలో శుక్రవారం ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కాకినాడ పార్లమెంటు పరిధిలో ఉన్న చేనేత సంఘాలు, చేనేత కుల సంఘాల నాయకులతో మీడియా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ సభ్యులు పప్పు దుర్గా రమేష్ మాట్లాడుతూ కాకినాడ పార్లమెంటు పరిధిలో చేనేతలకు జరుగుతున్న అన్యాయంపై రాష్ట్ర సీఎం చంద్రబాబు, డిప్యూటీ పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారం చేపట్టాలని పార్లమెంటు పరిధిలో ఉన్న కూటమి ప్రజాప్రతినిధులకు కూడా తెలియజేస్తామన్నారు. కాకినాడ పార్లమెంట్లో కూటమి విజయంలో ప్రధాన పాత్ర పోషించిన చేనేతలకు స్థానిక సంస్థలలో, రాష్ట్ర, జిల్లా, స్థానిక స్థాయి నామినేటెడ్ పదవులలో జనాభా దామాషా ప్రకారం తగిన ప్రాధాన్యత అవకాశాలు ఇవ్వాలిని బీహార్ మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర కుల గణన నిర్వహించాలన్నారు.




చేనేత మంత్రిత్వ శాఖను వారికే కేటాయించాలన్నారు. రాబోవు ఎమ్మెల్సీ స్థానాలలో చేనేతలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వీవర్స్ నేతలు జగ్గారపు మల్లికార్జున్, కొల్లు వెంకటేశ్వరరావు, చిల్లపల్లి గణపతి, పొన్నగంటి సత్యన్నారాయణ, పసగడుగుల శేషగిరిరావు, ఇమ్మంది చంద్రరావు, పలివెల లక్ష్మి, తిప్పాని స్వరూప్, కడారి వరలక్ష్మి, మంచింశెట్టి నటరాజ్, వల్లభదాసు శివాజీ గణేష్, పందిరి చంద్ర, పొన్నగంటి రామారావు పాల్గొన్నారు.

సూర్య
శనివారం 26 అక్టోబర్, 2024

### ఆశ్రమ పాఠశాలలో హెల్త్ అసిస్టెంట్లను కొనసాగించాలని

# మాజీ మంత్రికి వినతి అందజేత

**ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి. శ్రావణ్ కుమార్**

**పాడేరు అక్టోబర్ 25సూర్య న్యూస్** పాడేరు లో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి. శ్రావణ్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో ఆశ్రమ పాఠశాలలో గతంలో



పనిచేసిన హెల్త్ అసిస్టెంట్లు కలిసి వినతి పత్రం అందించారు. గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో ఆశ్రమం లో పనిచేస్తున్న హెల్త్ అసిస్టెంట్ లను తొలగించారని దాని వల్ల మా కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది గురి ఐయి రోడ్డున పడ్డామని, 2014లో తెలుగు దేశం పార్టీ ప్రభుత్వ హయంలో కొనసాగించేవారని గతం లో పని చేసిన హెల్త్ అసిస్టెంట్ లను వెంటనే ఆశ్రమ పాఠశాలలో చేర్పించుకునే విధం గా చర్యలు తీసుకోవాలని కోరారు.మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి. శ్రావణ్ కుమార్ స్పందించి... వారితో మాట్లాడుతూ... పాడేరు డివిజన్ పరిధిలో గతం లో ఆశ్రమ పాఠశాలలో పనిచేసిన హెల్త్ అసిస్టెంట్ లు 122 మంది ఉన్నారని, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా 1132 మంది ఉన్నారని, హెల్త్ అసిస్టెంట్ లను ఆశ్రమ పాఠశాలలో కొనసాగించే ఆలోచనలో కూటమి ప్రభుత్వం ఉందని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని, కూటమి ప్రభుత్వం లో న్యాయం జరుగుతుందని హామీ ఇస్తున్నామని అన్నారు. కావున ఎవరు అధైర్య పడవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు తో పాటు రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు ,దారెల సర్పంచ్ పాంగి .పాండు రంగ స్వామి, హెల్త్ అసిస్టెంట్లు మత్యాలింగం, విజయ లక్ష్మి , సంతోషి కుమారి, చంద్ర కళ తదితరులు ఉన్నారు.

# అనంతపురం జిల్లా రైతులను ఆదుకోవాలి

**వర్షాలవల్ల పూర్తిగా తుడిచిపెట్టుకు పోయిన పంటకు ఎకరాకు 50వేలు నష్టపరిహారం చెల్లించాలి**

**కూటమి ప్రభుత్వం 20వేలు రైతుభరోసా చెల్లించాలి**

**వైఎస్సార్సీపీ ఐటీ జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి.**

**గుంతకల్లు/గుత్తి అక్టోబర్ 25 సూర్య న్యూస్ :** గుత్తి పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద వైఎస్సార్సీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు




వై.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్నిరోజులుగా కురుస్తున్న భారివర్షాల వల్ల పంటలన్ని తుడిచిపెట్టుకొని పోయాయి కనుక కూటమి ప్రభుత్వం వెంటనే ప్రతి ఎకరాకు 50,000/- రూ నష్టపరిహారం ఇవ్వాలన్నారు.ముందులా ప్రభుత్వం భిమా సోమ్ము పూర్తిగా చెల్లించి రైతులకు పంటభిమా అందేలా చేయాలన్నారు. అలానే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 20,000/- రూ సొమ్ము రైతుల కందజేసి ఆదుకోవాలన్నారు. ఇప్పుడు ప్రభుత్వం భీమా చెల్లించకపోగా రైతులనే భిమాసోమ్ము చెల్లించమనడం అది కాలయాపన వలన వరదల నష్టాన్ని రైతుల నెత్తినవేయడం దారుణం అని అన్నారు.విజయవాడలో వరదలు వస్తే యుద్ధప్రాతిపదికన పనిచేసిన ప్రభుత్వం అనంతపురం లో వరదలని పట్టించుకోకపోవడం జిల్లా పై చూపిస్తున్న వివక్ష అన్నారు.ఇప్పటికైనా వర్షాలకు నష్టపోయిన ప్రతి రైతుని ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ కౌన్సిలర్ వరధరాజులు, సోషియల్ మీడియా నాయకులు బ్రహ్మానంద రెడ్డి, సుబ్బయ్య, ఆచారి, ఐటీ విభాగం నాయకులు జ్ఞానేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### లింగాల గ్రామ మున్నేరు ఒడ్డున

# ఇసుక త్రవ్వకాలు నిషిద్ధం

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 25 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం లింగాల గ్రామ మున్నేరు నదీ పరివాహక ప్రాంతంలో CPWS ( గ్రామీణ ప్రాంతాలలో



తాగునీటి సరఫరా) పథకం ద్వారా వత్సవాయి మండలం లోని అన్ని గ్రామాలకు త్రాగునీరు సరఫరా చేయబడుతున్నది. ఆం.ప్ర వాల్టా చట్టం 2002 నిబంధనలు అనుసరించి CPWS పరిధిలో ఇసుక త్రవ్వకాలు నిషిద్ధం.అక్కడ ఉచిత ఇసుక పథకం లో భాగంగా కొంతమంది వ్యక్తులు ఇసుక తరలించుచున్నారని ఆ ప్రాంతంలో ఇసుక త్రవ్వకం వలన గ్రామీణ మంచినీటి సరఫరా కు అంతరాయం కలుగునని గ్రామీణ మంచినీటి సరఫరా వ్యవస్థ అధికారులు ఆందోళన చెందుతూ అక్కడ త్రవ్వకాలు ఆపించవలసినదిగా కోరియున్నారు.కావున వత్సవాయి మండల ప్రజలకు తెలియ చేయునది ఏమనగా వాల్టా చట్ట పరిధిలోకి వచ్చే ఆ ప్రాంతంలో ఇసుక త్రవ్వటం చట్ట విరుద్ధం అని వత్సవాయి తహసిల్దార్ తెలియ తెలియజేశారు.

### తెలుగింటి ఆడపడుచులకు

# సూపర్ సిక్స్ ఆనందాలు

**నరవ రమాకాంతరెడ్డి, నరవ శేశిరేఖమ్మ**

**పెద్దకడుబూర్ అక్టోబర్ 25 సూర్య న్యూస్ :** పెద్దకడబూరు తెలుగింటి ఆడపడుచులకు ఎన్నికల ముందు నారా చంద్రబాబు నాయుడు గారు సూపర్ సిక్స్ ద్వారా ఇచ్చిన





హామీలలో భాగంగా సమస్తరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చే పథకానికి రిజిస్ట్రేషన్లు బుకింగ్లు ప్రారంభమయ్యాయి అతి త్వరలోనే దీపావళి పండుగ సందర్భంగా అక్క చెల్లెలు ఉచిత గ్యాస్ సిలిండర్ ఇచ్చి వాళ్ళు కళ్ళల్లో ఆనందాన్ని చూడాలన్న కూటమినేతుల కల నెరవేరుతుందని నరవ శశిరేఖమ్మ శుక్రవారం విలేకరులతో మాట్లాడడం జరిగింది. దీనిని అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ స్వాధీనియోగం చేసుకొని కూటమి ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని కోరుకుంటున్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని నిరూపించడం జరిగింది ఇప్పటికే హామీలలో భాగంగా పింఛన్లు కలిపి ఉచిత ఇసుక ల్యాండ్ మెగా డీఎస్సీ గ్రామసభలు ద్వారా మౌలిక సదుపాయాలు గుర్తింపు సిసి రోడ్లకు డ్రైనేజీలకు శంకుస్థాపనలు ఇలా ఎన్నో కార్యక్రమాలు ప్రారంభించబడ్డాయి ఇదంతా చంద్రబాబు గారి నరేంద్ర మోడీ గారి పవన్ కళ్యాణ్ గారి ఆలోచనల వల్ల సాధ్యపడింది మన ముందు మన రాష్ట్ర రూపురేఖలే మారిపోతున్నాయి అని జిల్లా తెలుగు మహిళా అధికారి ప్రతినిధి నరవ శే శిరేఖమ్మ , రైతు అధికారి నరవ రమాకాంతరెడ్డి మాట్లాడడం జరిగింది .

### 21వ అఖిలభారత పశుగణన కార్యక్రమాన్ని ప్రారంభించిన

# జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

**కాకినాడ బ్యూరో జగ్గంపేట అక్టోబర్ 25 సూర్య న్యూస్** స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో 21వ అఖిలభారత పశుగణన కార్యక్రమాన్ని జగ్గంపేట పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ కె తాతయ్య ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ పోస్టర్ ఆవిష్కరించి పశు గణన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడీ తాతయ్య మాట్లాడుతూ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉన్న పశువులను గుర్తించడానికి ఈనెల 25 నుండి ఫిబ్రవరి 28 వరకు పశుగణన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతుల మీదగా ప్రారంభించామని మీ ఇంటికి




వచ్చే విషయ సేకరణ అధికారులకు మీ పశువుల సమగ్ర సమాచారం అందించి తద్వారా పశుగణన రంగ పథకాల రూపకల్పన సహకరించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు అనుకూల శ్రీకాంత్, గండేపల్లి పశు వైద్యశాల డాక్టర్ ఏ సుప్రియ, మురారి పశు వైద్యశాల డాక్టర్ ప్రగడ శ్రీనివాస్, నాయకంపల్లి పశువైద్యశాల డాక్టర్ మండపాక శ్యాం ప్రసాద్, కాత్రావులపల్లి పశు వైద్యశాల డాక్టర్ సిహెచ్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## యూటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**జగ్గయ్యపేట అక్టోబర్25 సూర్యన్యూస్** స్థానిక టీచర్స్ కో ఆపరేటివ్ సొసైటీ కార్యాలయంలో యుటిఎఫ్ జగ్గయ్యపేట మండల శాఖ అధ్యక్షురాలు పల్లవి అధ్యక్షతన



శుక్రవారం మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జగ్గయ్యపేట మండల శాఖకు నూతన కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు. మండల శాఖకు నూతన అధ్యక్షులుగా అల్లిక నరసింహారావు, ప్రధాన కార్యదర్శిగా జి ముక్తేశ్వరా వులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవాధ్యక్షులుగా వివి సుబ్బారావు, సహాధ్యక్షులుగా డి రత్న ప్రసాద్, సహాధ్యక్షురాలుగా బి భాగ్యలక్ష్మి, కోశాధికారిగా వి దుర్గాప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శులుగా ఎం డి మునీర్ బాషా , డి విద్యాసాగర్, వై రవి, ఎం దేవదానం, కె వెంకటరత్నం, జి నెహెమ్యా, బి ప్రసాద్, ఎం శ్రీవిద్య, పి.శ్రీదేవి, కె విజయలక్ష్మి, టివి సుజాతలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా కౌన్సిలర్లుగా కె హనుమంతరావు, పి రవికుమార్, జి పల్లవి, పి శ్రీనివాసరావు, టి జయసుధ, ఎస్ వి నిర్మల, సి హెచ్ ఎస్ ఎన్ మూర్తి, టి ప్రసాద్ బాబు ఎంపిక అయారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసరావు ఎన్నికల అధికారిగా, జిల్లా సహాధ్యక్షులు ఎం కృష్ణయ్య ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి యుటిఎఫ్ కట్టుబడి ఉందని, నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు నిజాయితీగా పని చేసి సంఘ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అదేవిధంగా ఉద్యోగ , ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పిఎఫ్ బకాయిలు సరెండర్ లీవులు ఏపీజీఎల్ఐ లోన్లు సత్వరమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లా సహాధ్యక్షులు ఎం కృష్ణయ్య మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం సత్వరమే మధ్యంతర భృతిని ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.జిల్లా కార్యదర్శి జె సుధానంద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 117 జీవో రద్దుచేసి పాఠశాలల విలీనాన్ని ఆపాలని కోరారు.

# పక్కాగా పశుగణన చేయండి

**జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్**

**పాడేరు అక్టోబరు 25 సూర్య న్యూస్:** జిల్లాలో పశుగణన పక్కాగా చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో 21వ



అఖిల భారత పశుగణన గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబరు 25 తేదీ నుండి 2025 ఫిబ్రవరి 28 వరకు పశుగణన జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ ఇంటికి వచ్చి విషయ సేకణదారులకు పశువుల సమగ్ర సమాచారాన్ని అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పి ఓ వి. అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు సి.హెచ్. నరసింహులు, ప్రత్యేకాధికారి డా. చంద్రమౌళి నాయక్ , సహాయ సంచాలకులు డా.చంద్ర శేఖర్, డా.గణేష్, పశువైద్యాధికారులు డా. సృజన కుమారి, డా. రాజా రవికుమార్, పలువురు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

**కావలి అక్టోబర్ 25 సూర్య న్యూస్** ముందస్తు ఆర్థిక సహాయం (లెటర్ ఆఫ్ క్రెడిట్) కింద ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చిన రూ. 2,17,200 చెక్కును కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కావలి మున్సిపాలిటీ పరిధిలోని చౌదరిపాలెం కు చెందిన వృద్ధురాలు గొంది రామలక్ష్మమ్మ గత



రెండు సంవత్సరాల నుండి మోకాళ్ళ నొప్పులతో బాధపడుతున్నారు. దీనితో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ని బాధిత కుటుంబ సభ్యులు కలిసి మోకాళ్ళ మార్పిడి చికిత్సకు ముందస్తుగా ఆర్థిక సహాయం (లెటర్ ఆఫ్ క్రెడిట్) ఇప్పించవలసినదిగా కోరారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధికి వారి వివరాలు పంపి శస్త్ర చికిత్సకు అవసరమైన చెక్కును వారికి అందేలా చేశారు. నియోజకవర్గ ప్రజల బాగోగులు చూసుకుంటున్న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డికి, ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన కుటుంబ పెద్దగా అండగా ఉంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి..ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి కి బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలిపారు.

### మినుములు పి హెచ్ సి లో

# కలుపు మొక్కలు తొలగింపు

**జిల్లా కలెక్టర్ , ఐ టి డి ఎ పిఓ ఆదేశాలు అమలు**

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జమాల్ భాషా**

**పాడేరు అక్టోబర్ 25 సూర్య న్యూస్:** జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దీనిష్ కుమార్, ఐ టి డి ఎ పిఓ వి.అభిషేక్ ఆదేశాలుమేరకు జాతీయ స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం లో భాగంగా శుక్రవారం పాడేరు మండలం మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోజిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జమాల్ భాషా పర్యవేక్షణలో పి హెచ్ సి చుట్టు పేరుకు పోయినా కలుపు మొక్కలను ఆసుపత్రి



సిబ్బంది సంయుక్తంగా కలిసి తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు .ఈ కార్యాక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది తమ తమ పరిధిలో ఉన్న ఉప కేంద్రాల లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జమాల్ భాషా ఆదేశించారు. గ్రామాలలో మలేరియా, డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందకుండా తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రమాదకరమైన వ్యాదులపై ప్రజలకు అవగాహన కలిపించి చైతన్యవంతులను చేయాలని, ప్రజల సహకారం లేనిదే డెంగ్యూ మలేరియా మరియు ఇతర అంటూ వ్యాధులను నివారించలేమన్నారు .కావున ఇతర శాఖల అధికారుల సమన్వయంతో గ్రామాలలోని ఇండ్లలో ఉన్న ఫ్రిజ్ లు, వాషింగ్ మిషన్ లు ,డ్రమ్ములు, పాత టైర్లు, పూల కుండీలలో నీరు నిలువ లేకుండా చూడాలని, ఎక్కడైతే నీరు నిల్వ ఉంటుందో అక్కడ ఏంటి లార్వల్ ఆపరేషన్ జరిపించాలని అన్నారు.జాతీయ స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం లో భాగంగా ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రై డే ను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.సి వైద్యాధికారి డా. గోపాలకృష్ణ , ఆరోగ్య విస్తరణ అధికారి గుల్లేలి. సింహాద్రి, పర్యవేక్షకులు వి.వరలక్ష్మి, సరోజిని, ఝాన్సీ రాణి, ఏ ఎన్ ఎం లు, ఆసుపత్రి సిబ్బంది , ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గున్నారు.

### పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్

# స్కాలర్షిప్‌లను విడుదల చేయాలి

**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభించాలి :SFI**

**హిదూపురం అక్టోబర్ 25సూర్య న్యూస్** ఈ నెల 28,29,30 తేదీల్లో మండల కేంద్రాల్లో జరిగే ధర్నాను జయప్రదం చేయండి నవంబర్ 6వ తేదీన కలెక్టరేట్ వద్ద ధర్నా జయప్రదం చేయండి.ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ డిగ్రీ, ఇంజనీరింగ్,బి-ఫార్మసీ వంటి ఉన్నత మైన విద్యలో పెండింగ్లో ఉన్నటువంటి రియంబర్స్మెంట్ దాదాపుగా 3480 కోట్లు రూపాయలు పెండింగ్ లో ఉంది నూతన ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యువగళం పాదయాత్రలో సందర్భంగా అధికారం వస్తే నెల రోజుల్లో రియంబర్స్మెంట్ విడుదల చేస్తామని చెప్పిన ప్రస్తుత విద్యాశాఖ మంత్రి గారు వాటి గురించి మాట్లాడడం లేదు ఇప్పటి 2024-2025 విద్య సంవత్సరం ప్రారంభమైనది 1,3,5 సెమిస్టర్ లకు పరీక్ష ఫీజులు కట్టాలని యూనివర్సిటీ నుంచి సర్కిల్ వచ్చింది ఇప్పటికి కొన్ని ప్రైవేట్ కళాశాలలో యాజమాన్యం పెండింగ్లో ఉన్న మొత్తం డబ్బు చెల్లించాలని విద్యార్థులకు ఒత్తిడి గురిచేస్తుంది కానీ ప్రభుత్వం డబ్బులు జమ చేయడం లేదు డబ్బు కట్టాలని విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులను ఒత్తిడికి గురి చేస్తున్నారు ఇప్పటికి అయినా ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఈనెల 28,29,30 తేదీలలో జిల్లావ్యాప్తంగా మండల ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నాలు కార్యక్రమాలు పిలుపునివ్వడం జరిగింది అదేవిధంగా నవంబర్ 6వ తేదీన చలో కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం




నిర్వహించడం జరుగుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది అదేవిధంగా ఎన్నిక సందర్భంగా పేద మధ్యతరగతి కుటుంబాలకు సంబంధించిన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నారు గత ప్రభుత్వం మధ్యాహ్న భోజనం రద్దు చేసింది నూతనంగా మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పున ప్రారంభిస్తామని ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ హామీ ఇవ్వడం జరిగింది. నేడు జరగబోయేటువంటి క్యాబినెట్ సమావేశంలో జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభించాలని ఈ అంశంపై చర్చించాలని సందర్భంగా ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తా ఉంది, లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి, ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు చంద్రశేఖర్, మంజునాథ్, రంగనాథ్, భూతరాజు, సంతోష్, రఘు,కిరణ్, సురేష్, సుదర్శన్, తిప్పేస్వామి, వినయ్, రోహిత్,పాల్గొన్నారు.

### ప్రతిభ కనబరిచిన బాష్యం స్కూల్ విద్యార్థులు అండర్

## 14 రాష్ట్రస్థాయి కబడి పోటీలకు ఎంపిక



**దేవరపల్లి అక్టోబర్25 సూర్య న్యూస్** ఇటీవల ఏలూరులో జరిగిన ఎస్.జి.ఎఫ్ జిల్లాస్థాయి కబడ్డి పోటీలలో ప్రతిభ కనబరచి అండర్-14 రాష్ట్రస్థాయి కబడ్డి పోటీలకు ఎంపికైన దేవరపల్లి భాష్యం స్కూల్ విద్యార్థి బొంతు రినోబీను భాష్యం స్కూల్స్ జోనల్ ఇంచార్జ్ వి. ఆంజనేయులు, ప్రిన్సిపల్ పి. పేరయ్య నాయుడు, చాంప్స్ ప్రిన్సిపల్ షేక్ షబాన ,వ్యాయామ ఉపాధ్యాయరాలు ఎస్. మంజు ,ఉపాధ్యాయులు అభినందించారు.

## నేటి బాలలే రేపటి ఓటర్లు. మాక్ ఎన్నికలు

**గోపాలపురం అక్టోబర్ 25 సూర్య న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్యాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీపాద లక్ష్మీనరసింహ శాస్త్రి అధ్యక్షతన సోషల్






ఉపాధ్యాయులు రమణ, రెడ్డి ఆధ్వర్యంలో "యాక్టిజన్ క్లబ్" లో భాగంగా "మాక్ ఎలక్షన్" 6వ తరగతి విద్యార్థులచే నిర్వహించారు. లక్ష్మి నరసింహ శాస్త్రి మాట్లాడుతూ విద్యార్థులకు బాల్యవయసునుండే ఎన్నికల మీద అవగాహన ఉండాలని, నేటి బాలలే రేపటి ఓటర్లు అని, నీతి నిజాయితీలతో కూడిన ఎన్నికలు జరగాలని, దానికి పాఠశాల ఎన్నికలే ప్రామాణికమని అన్నారు. నేటి ప్రజాస్వామ్య దేశంలో డబ్బు, మధ్య%శీ%, బహుమతులు మొదలగు ప్రలోభాలకులోనై అధికార వాంఛ తో కాసులు కురిపించే వారికి ఓట్లు వేసి అభివృద్ధికి నోచుకోని పేద దేశంగా మారుస్తున్నారు అని పిల్లలకి తగు సలహాలు చూచనలు చేశారు.ఇటువంటి ప్రలోభాలకు లోను కాకుండా పారదర్శకంగా ఎన్నికలు జరగాలని, ఓటు వేయటం మన బాధ్యతని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ భీమేశ్వరరావు, సుందర్ రావు, చంద్రశేఖర్, డేనియల్ రాజు, రమేష్, అరుణకుమారి, తేజస్విని, పద్మ, సంధ్యా, సునీత, అఖిల్, వంశీ, సీఆర్పీ కొయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీరామ స్వామివారి ఆలయ

## నూతన విగ్రహ ప్రతిష్ట

**మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల**



**కలిగిరి అక్టోబర్ 25 సూర్య న్యూస్** కలిగిరి మండల కేంద్రములోని కొత్తూరు నందు వేంచేసివున్న శ్రీ సీతా లక్ష్మణ హనుమాన్ సమేత శ్రీ కోదండ రామస్వామి వారి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని, స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆ గ్రామ ప్రజల సమస్యలను తెలియజేయగా అన్నింటినీ త్వరలోనే పరిష్కరిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కలిగిరి మండల తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## మందాల పల్లిలో గ్రామ సభ

**రీసర్వే ద్వారా భూ సమస్యల పరిష్కారం**

**దుత్తలూరు అక్టోబర్ 25 సూర్య న్యూస్** జిల్లా కలెక్టర్ అలాగే ఆర్డీవో ఆదేశాలు మేరకు దుత్తలూరు మండలంలోని మందాల పల్లిలో శుక్రవారం రీసర్వే గ్రామ సభ




నిర్వహించడం జరిగింది. ఈ మేరకు తహశీల్దార్ వై నాగరాజు మాట్లాడుతూ గ్రామంలో ఏదైనా భూ సమస్యలు విస్తీర్ణం తేడాలు, పట్టాదారు పేర్లు, జాయింట్ ఎలక్ట్రిమ్స్, ఇటువంటి చిన్న చిన్న లోటు పాట్లు ఏమైనా ఉన్నట్లయితే అటువంటి సమస్యలు కూడా పూర్తి స్థాయిలో పరిష్కరించుకొను నిమిత్తము ప్రభుత్వము మరొక సారి ఈ అవకాశం కల్పించిందని అన్నారు. అనంతరం గ్రామ సభలో వచ్చిన అర్జీలు స్వీకరించారు ఇందులో భాగం గా తదుపరి కార్యక్రమాలు వివరాలు మేరకు , నవంబర్ 5వ తేదీ కొత్త పేట సచివాలయంలో, నవంబర్ 8వ తేదీ ఏరుకొల్లు గ్రామ సచివాలయం లో, నవంబర్ 12వ తేదీ నర్రవాడ లో షెడ్యూల్ ప్రకారం ఆయా ప్రాంతాల్లో కార్యక్రమాలు జరుగుతాయని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### న్యాయమైన డిమాండ్లను

## వెంటనే పరిష్కరించాలి

**మహానంది అక్టోబర్ 25 సూర్య న్యూస్** గ్రామీణ తపాలా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఎన్ ఎఫ్ పి ఈ, జి డి ఎస్, డి ఈ పి టి




నాయకులు శుక్రవారం డిమాండ్ చేశారు.గత మూడు రోజుల నుంచి తమ డిమాండ్లను పరిష్క రించాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే నెల 12,13 తేదీలలో ఢిల్లీ లోని డాక్ భవన్ ఎదురుగా జరిగే నిరాహార దీక్ష కార్యక్రమంలో అధికసంఖ్యలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్. రావు, నాగమణి, శశి, రావుఫ్, శేషయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలలో ప్రభుత్వ నిబంధనలు ఎక్కడ..!

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 25 సూర్య న్యూస్** ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్యం షాపులను గుడి బడి హాస్పిటల్స్ నివాస ప్రాంతాలకు దూరంగా ఏర్పాటు చేయాలని లిక్కర్ బాటిల్స్ లను విక్రయించడమే తప్పా,కూర్చోని త్రాగడానికి అవకాశం లేదని దుకాణాల ద్వారానే లిక్కర్ అమ్మాలే తప్పా బెల్ట్ షాపులను ఏర్పాటు చేయకూడదనే నిభందనలు ఉన్నాయి.షాపుల ముందు సిసి కెమెరాల నిఘాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తెలియజేసిన్నట్లుంది.ఎవ్వరికైతే ప్రభుత్వ లాటరీ ద్వారా మద్యం షాపులను కేటాయించారో వారే నిర్వహించాలని ఉంది.సాక్షాత్తు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన ప్రభుత్వ నిబంధనలు ఉండగా ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణం నియోజకవర్గంలో దీనికి విరుద్ధంగా ఆచరణలో మద్యం షాపుల విక్రయదారులు నిభందనలు తుంగలో తొక్కారని ఆరోపణలు ప్రజల నుండి బలమంగా వినిపిస్తున్నాయి. జగ్గయ్యపేట పట్టణం నియోజకవర్గంలో గల ప్రస్తుత పలు మద్యం షాపులు గుడి బడి నివాస ప్రాంతాలలో ఏర్పాటు చేసారని పలువురు ప్రజల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి ఇదేకాకుండా మద్యం



షాపుల నుండే మద్యం సేవించడానికి గ్లాసులు తినుబండారాలను అమ్ముతున్నారని తెలుస్తోంది.పలు మద్యం షాపులకు ఆనుకొని సిట్టింగ్ కోసం షెడ్లు,రూములను ఏర్పాటు చేసి మద్యం సేవించడానికి కుర్చీలు బలలను ఏర్పాటు చేసారని తెలుస్తోంది ఈ తతంగం అంతా సంబంధించిన ప్రభుత్వ అధికారులకు తెల్సిన కూడా ప్రభుత్వం నిబంధనలను పాటించాలనే సమాచారం చెప్పుతూ చేతులు దులుపుకుంటున్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు చెప్పిన నిభందనలకు ఆచరణలో మాత్రం మద్యం షాపుల నిర్వహణ దీనికి భిన్నంగా ఉండటమే కాకుండా మద్యం అమ్మకాలు బారులను తలపిస్తున్నాయి.మద్యం షాపుల విక్రయ యజమానులకు ప్రభుత్వ అధికారులు అండదండలు ఉండటంతో ప్రభుత్వ నిభందనలకు వ్యతిరేకంగా ఇవ్వని జరుగుతున్నాయని అధికారుల ఏమి పట్టించుకున్నట్లు లేకపోవడంతో వారి తీరుపట్ల పలువురు ప్రజలు విమర్శలను గుప్పిస్తున్నారు. మద్యం షాపుల నిర్వహణలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలను నీటి రాతలు కాకుండా ఇప్పటికైన తూచా అధికారులు షాపు యజమానులు ఆచరించేలా చూడాలని పలువురు ప్రజలు ప్రభుత్వ పెద్దలను కోరుతున్నారు.

## వ్యవసాయ గణన1.0 సమాచార సేకరణ

**తాళ్ళపూడి అక్టోబర్ 25 సూర్య న్యూస్ :** వ్యవసాయ గణన 1.0 కు సంబంధించి తాళ్లపూడి మండలం లో రెండు గ్రామాలు బల్లిపాడు, తుపాకుల గూడెం సెలెక్ట్ అయ్యాయి



అని ఆయా గ్రామాలలో 20 సర్వే నెంబర్లలో ఉన్న పంటలను మరియు వాటి విస్తీర్ణమును మునుపటి సంవత్సరం గణన లెక్కలతో సరి పోల్చి వివరాలు అన్నిటినీ జిల్లా కు పంపవలసిన అవసరం ఉన్నది అని ఏ.యస్.ఓ జోడాల వేంకటేశ్వర రావు అన్నారు జిల్లా నుండి ఫరిదాబాద్ ఇదే సమాచారం అందిస్తాము అని అన్నారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ సహాయకురాలు ఆసిఫా, రైతులు వల్లభని ప్రసాద రావు, గనిశెట్టి హరి, దుగ్గిరాల యేసు రాజు పాల్గొన్నారు.

### బహుజన సమాజ్ పార్టీ పురం నియోజకవర్గం కోశాధికారి

## లక్ష్మి నారాయణ కు ఘన నివాళులు

**హిందూపురం అక్టోబర్ 25సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గం బి ఎస్ పి సీనియర్ నాయకులు ఎమ్ ల్ నారాయణ (అలియాస్ ఎమ్మెల్యే) మూడు రోజులుగా అనారోగ్యం తో బాధపడుతున్న



ఆయన బెంగళూరు విక్టోరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మరణించారని, ఎంఎల్ నారాయణ బహుజన్ సమాజ్ పార్టీ తో దాదాపు 30 సంవత్సరాలు అనుబంధం ఉందని బహుజన సమాజ్ పార్టీ తరపున పేదల కోసం పోరాడి తన జీవితకాలమంతా ఈ సమాజంలో ఉన్నటువంటి అట్టడుగు ప్రజల కోసం నిరంతరం పోరాడినటువంటి నాయకుడు మన ఎమ్మెల్ లక్ష్మీనారాయణ అని పేర్కొంటూ ఆయన భౌతిక కాయం వద్ద పుష్ప గుచ్ఛ లు వుంచి ఆయనకు ఘన నివాళులు తో శ్రద్ధాంజలి ఘటించి, ఆయన కుటుంబ సభ్యులకు బిఎస్పీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియ చేయడమైనది. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ ఆఫీస్ వద్ద ఆయన చిత్రపటం కు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు, జిల్లా కోశాధికారి హరికుమార్,నియోజకవర్గ ఇన్చార్జి చౌళూరు రామాంజనేయులు, నియోజకవర్గం అధ్యక్షులు నాజీమ్ భాష, సీనియర్ నాయకులు దాసరి ఈశ్వరయ్య, పెన్నయ్య,నాయకులు ఇందివర్, మౌలాలి, గంగాధర ప్ప, చిరంజీవి, తిరుమలేష్ నరసింహులు శ్రీనివాసులు, భాష ఆదినారాయణ, లక్ష్మీనారాయణ, హనుమంతు, గంగాధర్, కొండప్ప, బాబు, హుస్సేన్, నారాయణప్ప, అంజినప్ప, రామాంజనేయులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రశంస పత్రం అందుకున్న హెడ్ కానిస్టేబుల్ మురళి

**ఎమ్మిగనూరు టౌన్ అక్టోబర్ 25 సూర్య న్యూస్** విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి కర్నూలు జిల్లా ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం హెడ్




కానిస్టేబుల్ నుంచి ఎస్ఐ వరకు ప్రశంస పత్రం జిల్లా ఎస్పీ చేతులు మీద అందుకున్నారు. ఎమ్మిగనూరు పట్టణంలో స్థానిక పోలీస్ స్టేషన్లో స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్న మురళికి జిల్లా ఎస్పీ గరికపాటి బిందు యాదవ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా రక్షణ, విధి నిర్వహణలో అసామాన్యమైన ప్రతిభను కనబరిచిన పోలీస్ సిబ్బందికి గుర్తింపు నిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు సేవా పతకాలను ఇస్తాయన్నారు. వీరిలో కానిస్టేబుల్ నుంచి ఎస్సై వరకు ఉన్నారన్నారు. పోలీసు శాఖలో విధులు నిర్వహించడం, అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎటువంటి రిమార్కులు లేకుండా పథకాలు స్వీకరించడం ఆనందదాయకమని, ఇదే స్ఫూర్తితో విధుల పట్ల అంకితభావం, మంచి ప్రతిభ కనబరిచి, ప్రజలకు పోలీసు వారి సేవలను అందించాలని అన్నారు. అదేవిధంగా పోలీసు శాఖకు మంచి పేరు ప్రతిష్టలు వచ్చేలా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.

### ఖురాన్ కంఠస్థం విద్యార్థులకు పురస్కారాలు ప్రధానం చేసిన

## అఖిల భారత టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్

**ఏపీ స్టేట్ బ్యూరో అక్టోబర్ 25 సూర్య న్యూస్ :** హిందూపురం పట్టణంలో ని దారుల్ ఉలూమ్ గౌసియా అరబిక్ పాఠశాల ముక్కడి పేటలో అరబిక్ దివ్య గ్రంథం ఖురాన్ కంఠస్థం



చేసిన 5 మంది విద్యార్థులకు అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో దారుల్ ఉలూమ్ గౌసియా అరబిక్ పాఠశాల అధ్యక్షుడు రహంతుల్లా సేఠ్ అధ్యక్షతన ఉత్తమ హాఫీజ్ ఖురాన్ పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మౌలానా షాబుద్దీన్ అహలే హదీస్ జమాత్ అధ్యక్షుడు మౌలానా ఉస్మాన్ ఘనీ అహలే సున్నతుల్ జమాత్ అధ్యక్షులు దౌలా సాహెబ్, మౌలానా ఇర్ఫాన్, మౌలానా సాజిద్,మౌలానా తన్వీర్,మౌలానా వసీఉల్లా, మౌలానా అన్సారీ ముస్లిం ఉలేమాలు ముఖ్య అతిథులు గ పాల్గొన్నారు. ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ... ఖురాన్ దివ్య గ్రంథం పారాయణం కంఠస్థం చేసిన విద్యార్థి ఎలాంటి పుస్తకం అయినా సులువుగా కంఠస్థం చేయగలడని దివ్య గ్రంథం ఖురాన్ మానవాళి ని శాంతి సౌభ్రాతృత్వాల వైపు మత సామరస్యం సోదర భావం వైపు ఆచరణకు ఆహ్వానిస్తోందని, ప్రపంచ మానవులందరు ఒకే తల్లి తండ్రి పిల్లలు సృష్టిలోని జీవరాశి సృష్టికర్త కుటుంబము అని ఉద్బోదిస్తోందని శాంతి సుస్థిరత దేశభక్తి వైపు ఆహ్వానిస్తోందని ఉమర్ ఫారూఖ్ ఖాన్ అన్నారు. విద్యార్థులకు శాలువా, తలపాగా మరియు ఉత్తమ హాఫీజ్ ఖురాన్ పురస్కారాలతో మాజీ ఎమ్మెల్యే హాజీ అబ్దుల్ ఘనీ, ఆడిటర్ జబీ ఉల్లా, జామియా మసీదు కమిటీ సిరాజ్, హాజీ సుబహాన్ ఉబెదుల్లా హుసేన్, న్యాయవాది రిజ్వాన్ ఖాన్, డీసీటీఓ ఇంతియాజ్ అహ్మద్ టిప్పు సుల్తాన్ మానవతా రక్త దానసంఘం అధ్యక్షుడు షేఖ్ షబ్బీర్,ఇమ్రాన్ అలీఖాన్, ఇదరీస్,ముస్తఫా ఖాన్,పుర ప్రముఖులు ఉలేమాలు ముస్లిం సంఘాలు ముస్లిం యువజన సంఘాలుతదితరులు విద్యార్థులను సత్కరించారు. ఆడిటర్ జబీ నగదు బహుమతితో సత్కరించారు.

## బెదిరింపులతో లొంగతీసుకోలేరు : ఎంపీ వద్దిరాజు

**పెంట్యాల పుల్లయ్య అక్రమ అరెస్టును ఖండించిన ఎంపీ రవిచంద్ర**

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో అక్టోబర్ 25 సూర్య న్యూస్** ఖమ్మం జిల్లా చింతకాని మండల BRS పార్టీ అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య పై అక్రమంగా కేసు పెట్టి, అరెస్టు చేయడం ద్వారా



అధికార పార్టీ నేతలు బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఒక ప్రకటనలో ఆరోపించారు. ఇలాంటి బెదిరింపు చర్యలతో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు లొంగతీసుకోలేరని ఆయన పేర్కొన్నారు. పుల్లయ్య ను అన్యాయంగా అరెస్టు చేసి, జైల్లో నిర్బందించడం పట్ల ఎంపీ రవిచంద్ర తీవ్రంగా ఖండించారు. ఈ అరెస్టు రాజకీయ ప్రేరేపిత చర్యగా స్పష్టం అవుతోంది. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య విలువలను, న్యాయ వ్యవస్థను దెబ్బతీసేందుకు దోహదపడతాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలో వీటిని ప్రజలు ఏ మాత్రం హర్షించరు. అరెస్టు సందర్భంగా మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించిన వైరా పోలీసు అధికారులపై చట్టపరంగా చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పుల్లయ్య అరెస్టును తట్టుకోలేక ఆయన భార్య గుండెపోటుతో కుప్ప కూలినా.. అధికార పార్టీ నేతలు మానవతా విలువలను మరిచారని విమర్శించారు. ప్రజల మద్దతుతో ఇలాంటి చర్యలకు గుణపాఠం చెబుతామని అన్నారు. పుల్లయ్య పై పెట్టిన తప్పుడు కేసు ఉపసంహరించుకుని, ఆయనను బేషరతుగా విడుదల చేయాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కోరారు.

# అ. పా.ర్ కు అన్ని అడ్డంకులే...!

**మండలంలో కొరవడిన ఆధార్ కేంద్రాలు..ఆందోళనలో విద్యార్థులు... సమస్యను పరిష్కరించాలంటూ విద్యార్థులు డిమాండ్**

**చిన్నగొట్టిగల్లు అక్టోబర్ 25 సూర్య న్యూస్:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల భవిష్యత్ ను ఒక్క కార్డుతో తెలియజేయాలన్న లక్ష్యంతో,ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న,ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ (అ.పా.ర్)కు చిన్నగొట్టిగల్లు మండలం లో ఆధార్ కేంద్రాలు లేకపోవడంతో విద్యార్థుల సమస్యలు అన్నింటికీ అడ్డంకులుగా మారాయి.ఆధార్ కార్డు తప్పులను సవరించుకోవడానికి చిన్నగొట్టిగల్లు మండలంలోనే ఆధార్ సెంటర్లు లేకపోవడం సమస్య మరింత జటిలంగా మారింది.కార్డులో ఉన్న తప్పులును సవరించుకోవడానికి విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సివస్తోంది.ఒక్కమాటలో చెప్పాలంటే ఆధార్ కార్డు సవరణల కోసం విద్యార్థులు పడుతున్న పాట్లు వర్ణణాతీతము.ఈ రోజుల్లో ప్రతి ఒక్కరికి ఆధార్ ఒక గుర్తింపు కార్డుగా మారిపోయింది. అలాగే విద్యార్థులకు కూడా ఓ గుర్తింపు నిచ్చే అపార్ కార్డ్ రాబోతున్నది . ఇది ఇప్పుడు దేశంలోని ప్రతి విద్యార్థికి అవసరం . భవిష్యత్తులో వివిధ పాఠశాలల్లో అడ్మిషన్ నుంచి ఉద్యోగాల భర్తీ వరకు విద్యార్థులకు ఈ కార్డు ఎంతో




ఉపయోగపడనుంది. జాతీయ విద్యా విధానం లో 'ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ'. ఈ కార్డ్ 12 అంకెలతో ఉంటుంది. ప్రతి విద్యార్థికి సంబంధించిన పూర్తి సమాచారం డిజిటల్ రూపంలో 'అపార్ కార్డ్'లో సేవ్ చేయబడుతుంది. ఈ కార్డులో విద్యార్థి విద్యకు సంబంధించిన పూర్తి ప్రోఫైల్గా ఉంటుంది. విద్యార్థి అన్ని విద్యా, క్రీడలు, స్కాలర్షిప్ సమాచారం ఈ కార్డ్లో సేవ్ చేసి ఉంటాయి. విద్యార్థి ఎంత వరకు విద్యను పూర్తి చేశాడు. అతనికి ఎలాంటి అవార్డులు, సర్టిఫికెట్లు వచ్చాయి? ఇది వారి విద్యా నాణ్యత, క్రీడా నైపుణ్యాల గురించి సమాచారాన్ని కలిగి ఉంటుంది. విద్యార్థి పాఠశాల మారినప్పటికీ ఈ రికార్డు అలాగే ఉంటుంది. ఇది ప్రతి పాఠశాలలో పూర్తి రికార్డు గా ఉంటుంది. ఈ ఐ డి కోసం ఆధార్ కార్డు నమోదు, విద్యార్థి తల్లిదండ్రుల మొబైల్ నంబర్ అవసరం. విద్యార్థి పేరు, తరగతి, బ్యాచ్, పాఠశాల, రాష్ట్రం సమాచారం నమోదు చేయడం జరుగుతుంది. ఇవన్నీ పాఠశాలలో లేదా సంబంధిత ఏజెన్సీలో నమోదు అవుతాయి.ఇంతటి ప్రాముఖ్యతను తీసుకొస్తున్న అపార్ అనుసంధానం కోసం, ఆధార్ కేంద్రాలను చిన్నగొట్టిగల్లు మండలంలో తక్షణమే ఏర్పాట్లు చేయాలని పలువురు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# సేవభారతి ఆధ్వర్యంలో ఉచిత ట్యూషన్స్

**1నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉచిత బోధన**

**అనుభవజ్ఞులైన బోధన వాలంటీర్లు కావలెను**

**నవంబర్ 1 నుంచి కార్యక్రమం ప్రారంభం**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో అక్టోబర్ 25 సూర్య న్యూస్** కొత్తగూడెం పరిధిలో గల బస్తీలలో సేవభారతి ఆధ్వర్యంలో1 నుంచి10 వ తరగతి వరకు విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ సెంటర్ ప్రారంభిస్తున్నట్లుగా సేవా భారతి నిర్వాహకులు శుక్రవారం పత్రికా ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగూడెం పరిధిలోని ప్రతి ఒక్క బస్తీలలో ఒక సెంటర్ ఏర్పాటు చేసి ఆ బస్తీలో పరిధిలో ఉన్న 1 నుంచి 10 వరకు చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు అనుభవం ఉన్న వాలంటీర్లతో బోధన చేయించి విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరిచి ,మెరుగైన ర్యాంకుల సాధన కోసం వారి ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్ది బంగారు భవిష్యత్తుకు బాట వేసేందుకు సేవా భారతి కృషి చేస్తుందన్నారు. కావున సేవా భారతిలో సేవ చేయాలనుకునే వాలంటీర్లు బస్తీల వారిగా వారి ఇంటి వద్ద కానీ స్థానిక సెంటర్ వద్ద కానీ రోజుకు 2 గంటలు పిల్లలకు ఉచితంగా ట్యూషన్ చెప్పినవారికి నెలకి రూ.1500/- రూపాయల చొప్పున గౌరవ వేతనం వాలంటీర్లకు ఇవ్వనున్నామని తెలిపారు. వాలంటరీగా ఆసక్తి కలవారు ,ఈ కింది నెంబర్లను సంప్రదించాల్సిందిగా సేవా భారతి ఆర్గనైజేషన్ తెలిపారు . ఈ కార్యక్రమంలో సేవభారతి ప్రెసిడెంట్ సరంజన్ అగర్వాల్, ట్రెజరర్ వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీ పాతూరి విఠల్, ఇన్చార్జి వీరబ్రహ్మం పాల్గొన్నారు. ఆసక్తి కలవారు 9603172173,9396939495 ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.




# ఆధునిక భారతం లో యువత పాత్ర కీలకం

**అసిస్టెంట్ కలెక్టర్ స్వప్నిల్ పవార్**


**ఘనంగా ముగిసిన కాశ్మీరీ యువ సమ్మేళనం**

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 25 సూర్య న్యూస్** ఆధునిక భారతం లో యువత పాత్ర కీలకం అని గుంటూరు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ స్వప్ననిల్ పవార్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం నందు భారత ప్రభుత్వం కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర, గుంటూరు ఆధ్వర్యంలో ఆదివారం నుంచి 6 రోజుల పాటు జరిగిన వతన్ కో జానో నాలుగవ కాశ్మీర్ యూత్ ఎక్సేంజ్ కార్యక్రమం లో డా. వేణుగోపాలరెడ్డి సెమినార్ హాల్ లో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమం లో కాశ్మీర్ లోని 6 జిల్లాలైన పుల్వామా బుడ్గామ్ శ్రీనగర్ కుప్వారా బారాముల్లా మరియు అనంతనాగ్ నుంచి మొత్తం 132 మంది యువతి యువకులు హాజరైయ్యారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరై న గుంటూరు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ స్వప్నిల్ పవార్ మాట్లాడుతూ వివిధ అభివృద్ధి కార్యకలాపాలు నైపుణ్య అభివృద్ధి, విద్యా మరియు ఉపాధి కలిగించే అవకాశాలపై దృష్టి సారించి దేశంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన సాంకేతిక మరియు పారిశ్రామిక పురోగతికి కాశ్మీర్ నుండి యువతను బహిర్గతం చేయడానికి ఈ కార్యక్రమం సహాయపడుతుంది అని అన్నారు. ఈ సమ్మేళనం లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆయన అభినందనలు తెలియజేసారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సంచాలకులు అంశుమాన్ ప్రసాద్ దాస్ మాట్లాడుతూ దేశ వ్యాప్తముగా ఎన్నిక చేయబడిన నెహ్రూ యువకేంద్రాలలో గత నాలుగు సంవత్సరాలుగా కాశ్మీరీ యువ సమ్మేళనం కార్యక్రమం నెహ్రూ యువ కేంద్ర సంఘటన్, కాశ్మీర్ యువకులలో జాతీయ ఐక్యత మరియు సమగ్రతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్నదని అలాగే కాశ్మీరీ యువతకు ఇక్కడ సంస్కృతి సంప్రదాయాలు ఆచార వ్యవహారాలు, ఆహారపు అలవాట్లు తో సహా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గురించి యువ సమ్మేళనంలో తెలియజేసే అవకాశం దొరికింది అని అన్నారు. గుంటూరు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి సహకరించిన గౌరవ వైస్ ఛాన్సెలర్ కి ప్రతి డిపార్ట్మెంట్ కు మరియు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ విభాగ వాలంటీర్లకు ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ దివ్యతేజో మూర్తి కోఆర్డినేటర్ ఎన్ ఎస్ ఎస్ నెహ్రూ యువ కేంద్ర వైజాగ్ జిల్లా యువ అధికారి జి మహేశ్వరరావు నెహ్రూ యువ కేంద్ర కడప జిల్లా యువ అధికారి మణికంఠ గౌరవ అతిధులగ హాజరై ప్రసంగించగా సాంస్కృతిక నృత్య ప్రదర్శనలతో కార్యక్రమం ఆద్యంతం ఆహ్లాదంగా జరిగింది కాశ్మీర్ నుంచి హాజరైన ప్రతి ఒక్కరికి పార్టిసిపంట్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ విభాగ వాలంటీర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు కూడా పాల్గొన్నారు.




# కొలిచిన వారికి కొంగు బంగారం సుంకలమ్మ

**పామిడి అక్టోబర్ 25 సూర్య న్యూస్ :** మండల పరిధిలో గజరాం పల్లి గ్రామంలో వెలిచినటువంటి సుంకులమ్మ తల్లి భక్తుల పాలిటి కొలిచిన వారికి కొండంత దేవతల అండగా ఉంటూ ఆపదలు తీరుస్తున్నటువంటి సుంకులమ్మ దేవాలయంలో శుక్రవారం కావడంతో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ అమ్మ వారిని అలంకరిం చారు. అనంతరం భక్తాదులు మాట్లాడుతూ నువ్వు చాలా కష్టాలు పడి అమ్మవారి దగ్గరికి తర్వాత మా మేము విధాల ఆరోగ్యంగా ఉండడమే గాక ఎన్నో కష్టాలు పడి అమ్మవారిని కొంచెం తర్వాత సుఖసంతోషంగా ఉన్నామని భక్తతు తెలియజేశారు ఇంత చిన్న గ్రామంలో దాదాపు 60 లక్షల పైబడి ఆలయం నిర్మించిన సుధాకర్ స్వామి భక్తాదుల సహకారంతో ఆలయం నిర్మించడం జరిగిందని భక్తాలు తెలియజేశారు.



# అంగన్వాడీ ఆయా పోస్టులకు ఇంటర్వ్యూలు

**గుంతకల్లు అక్టోబర్ 25 సూర్య న్యూస్ :** గుత్తి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడి ఆయా పోస్టులకు శుక్రవారం గుంతకల్లు ఆర్డీఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ మేరకు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. గుత్తి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న మొత్తం మూడు అంగన్వాడీ పోస్టులకు గాను 8 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరందరూ ఈరోజు నిర్వహించిన ఇంటర్వ్యూకు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి గుంతకల్లు ఆర్డీఓ ఏబీవీఎస్బి శ్రీనివాస్, ఐ సి డి ఎస్ పి డి శ్రీదేవి వైద్యాధికారిని డాక్టర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.




# ప్రథమ చికిత్స కాదు...ఏకంగా శస్త్ర చికిత్సలే..?

**వైద్య వ్యాపారం..ప్రథమ చికిత్స మరిచి గ్లూకోస్ బాటిళ్లు....!**

**నిబంధనలకు విరుద్ధంగా ఆర్ఎంపీలు వైద్యం....!..అధిక మోతాదులో కాలం చెల్లిన మందులు... ఇంజక్షన్లు...!**

**ప్యాపిలి అక్టోబర్ 25సూర్య న్యూస్ :** ప్యాపిలి పట్టణంలో ఆర్ఎంపి డాక్టర్లు వారి విధుల పరిమితిని మించి ఎక్కువ మోతాదులో మందులు ఇంజక్షన్లు ఇస్తూ, వైద్య వ్యాపారం చేస్తున్న సంఘటన జోరందుకుంది. నిబంధనలను తెలియజేస్తూ చర్యలు తీసుకోవాల్సిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని ప్యాపిలి పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏకంగా నొప్పులు, జ్వరం, జలుబు, దగ్గు అని స్థానికంగా ఉన్న ఆర్ఎంపీ డాక్టర్ల వద్దకు రోగులు వెళితే, ఇదే అదునుగా భావించిన ఆర్ఎంపీలు వారి వైద్య పరిమితికి మించి ఏకంగా గ్లూకోస్ బాటిల్ రోగికి ఎక్కిస్తూ, ఎక్కువ మోతాదులో మందులు, ఇంజక్షన్లు ఇస్తూ, ప్రభుత్వ ఆరోగ్య నిబంధనలను ధిక్కరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో సీజనల్ వ్యాధులకు అనుగుణంగా స్థానికంగా ఉన్న ఆర్ఎంపీ డాక్టర్లను రోగులు సంప్రదిస్తు న్నారు. దీంతో రోగులు ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్సకు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలని సూచనలు ఇవ్వాల్సి ఉండగా, నిబంధనలు మరిచి రోగులతో వైద్య వ్యాపారం చేస్తూ వందల నుండి వేల వరకు డబ్బులు నిబంధనలకు విరుద్ధంగా గుంజుతూ అక్రమాలకు పాల్పడుతున్నారని ప్రజలు వాపోతున్నారు. స్థానిక ప్రభుత్వ వైద్యాశాల అధికారిణి వాణిశ్రీ ఆకస్మికంగా పట్టణంలోని స్థానిక ఒక ఆర్ ఎంపీ క్లినిక్ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో డాక్టర్ వాణిశ్రీ కాలం చెల్లిన మందులతో పాటు రోగులకు చిన్నారులకు వచ్చిరాని వైద్యంతో సెలైన్ బాటిల్లు ఎక్కిస్తుండటం చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ ఆర్ఎంపీ డాక్టర్ల వైద్యం చేయించుకోవద్దని, అర్హత లేని డాక్టర్ల వద్ద వైద్యం చేయించుకోవడం మీ ప్రాణాలకు ముప్పుతెస్తుందని, ఆర్ఎంపీ లకు వైద్యం చేసే అర్హత లేదని పరిశుభ్రత నాణ్యత లేని వైద్యం చేయించుకోవడం వలన మీ జేబులు ఖాళీ అవ్వడం జరుగుతుందని తెలిపారు. వచ్చిరాని వైద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్ఎంపీ లపై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని ఈ సందర్భంగా డాక్టర్ వాణిశ్రీ ఆర్ఎంపీలని హెచ్చరించారు.











## సర్వసభ్య సమావేశానికి అధికారులు &

# ప్రజాప్రతినిధులు డుమ్మా

**తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం**

**ప్యాపిలి అక్టోబర్ 25 సూర్య న్యూస్ :** ప్రతి మూడు నెలలకు ఒకసారి విధిగా నిర్వహించే మండల పరిషత్ సర్వసభ్య సమావేశాలు మొక్కుబడిగా మారుతున్నాయి,అదే క్రమంలో ప్యాపిలి మండల సర్వసభ్య సమావేశం తుతూ మంత్రంగా సాగింది, ఉదయం 10:30 కి మొదలవాల్సిన సమావేశం కోరం లేక 12:30 కి మొదలయ్యి, గంట లో ముగిసింది. ప్యాపిలి ఎంపీడీవో శ్రీనివాసరావ్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం లో ఎంపీపీ గోకుల లక్ష్మి హాజరవ్వక పోవడంతో వైస్ ఎంపీపీ సిద్ధపు నాగేశ్వరి, జడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామ్ రెడ్డి, తహసీల్దార్ భారతి హాజరై సమావేశాన్ని ప్రారంభించారు. అదే క్రమంలో గ్రామాలాభివృద్ధిపనులు గ్రామాల్లో చేయాల్సిన పనులు, చేసిన పనుల నివేదికను అధికారులు చదివి వినిపించారు. ఈ సర్వసభ్య సమావేశంలో కొంతమంది అధికారులు,ప్రజా ప్రతినిధులు,సమావేశానికి డుమ్మా కొట్టారు. సర్వసభ్య సమావేశంలో సంబంధిత కొంతమంది అధికారులు,ప్రజాప్రతినిధులు, సర్పంచులు కార్యక్రమంలో హాజరయ్యారు.



## జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి

# జిల్లా జైలు సందర్శన


**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో అక్టోబర్ 25 సూర్య న్యూస్** న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గొల్లపూడి భానుమతి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారి ఖమ్మం జిల్లా జైలును గురువారము సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఉమ్మడి జిల్లా ఖైదీల యొక్క స్థితిగతులను అడిగి తెలుసుకుని వారి సందేహాలకు తగిన సలహాలను సూచనలను చేసి వారికి న్యాయ చైతన్యం కల్పించారు. భానుమతి మాట్లాడుతూ ఎవరైనా అర్హులైన విచారణ ఖైదీలు బెయిల్ మంజూరు అయినప్పటికీని తగు జమానతులను న్యాయస్థానంలో ప్రవేశపెట్టలేనట్లయితే అట్టివారికి అండర్ ట్రైల్ ప్రిజనర్స్ రివ్యూ కమిటీ ద్వారా తగు సహాయ సహకారాలను అందింప చేస్తామని, అదే విధంగా విచారణ ఖైదీలు తమ తమకేసులలో న్యాయవాదిని నియమించుకొనే స్తోమత లేని వారికి న్యాయ సేవధికార సంస్థ ద్వారా ప్రభుత్వ న్యాయవాదిని నియమింప చేస్తామని ఈ విధంగా విచారణ ఖైదీలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయ సహాయం అందజేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పట్టపల్లి నిరంజన్ రావు ఖమ్మం జిల్లా జైలు సూపరింటెండెంట్ ఏ. శ్రీధర్, జైలరు జి లక్ష్మీనారాయణ జైలు సిబ్బంది పాల్గొన్నారు.




# పశు గణనకు సహకరించాలి

**ఏ డి రమణ కుమార్**

**చిన్నగొట్టిగల్లు అక్టోబర్ 25 సూర్య న్యూస్** దేశవ్యాప్తంగా 25 అక్టోబర్ 2024 నుండి 28 ఫిబ్రవరి 2025 వరకు జరుగుతున్న పశు గణన కు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఏ డి రమణ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం చిన్నగొట్టిగల్లు స్థానిక విలేకరుల సమావేశంలో ఏ డి రమణ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా మన రాష్ట్రంలో మొత్తం 1.50 కోట్ల కుటుంబాలకు సంబంధించిన పశువుల వివరాలను నమోదు చేయాల్సి ఉందన్నారు. విషయ సేకరణదారులు మీ గృహల సందర్శనకు వచ్చిన సమయంలో తమ వద్ద ఉన్న పశువులు మరియు కోళ్ళ సంఖ్యపై సరైన సమాచారాన్ని వారికి అందించాలన్నారు. పశు గణనలో భాగంగా, గణన ప్రక్రియ పూర్తయినట్లు గుర్తుగా ప్రతి ఇంటి కి స్టిక్కర్లు వేస్తారన్నారు . ఈ పశు గణన భవిష్యత్ ప్రణాళిక మరియు విధాన రూపకల్పనకు కీలకమైన సమాచారాన్ని అందిస్తుందన్నారు. ఇది పశు సంవర్ధక రంగానికి మరియు ఆంధ్రప్రదేశ్ లోని పశు సంవర్ధక రంగంపై ఆధారపడిన కుటుంబాల జీవనోపాధికి తోడ్పడేలా కార్యక్రమాలు సమర్ధవంతంగా రూపొందించడానికి దోహదపడుతుందన్నారు .ఈ కార్యక్రమం లో వెటర్నటి డాక్టర్ స్రవంతి ఎంపిటీసీ విజయ,మాజీ జడ్పీటీసీ శోభా మోహన్ రెడ్డి. వెటర్నెస్ సిబ్బంది సురేష్ శివ కుమార్ భవ్యలక్ష్మితదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థినిల సంరక్షణ – సామాజిక హక్కు బాధ్యత

**ఏకలవ్య, గురుకుల పాఠశాల విద్యార్థినులకు చట్టాలపై అవగాహన సదస్సుకు జిల్లా ఎస్.పి అమిత్ బర్దర్**

**పాడేరు అక్టోబర్ 25 సూర్య న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో ఉన్న కుమ్మరిపుట్టు నందు ఉన్న ఏకలవ్య, గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యాదినిలతో శుక్రవారం జిల్లా ఎస్.పి అమిత్ బర్దర్ విద్యాదినిలతో సమావేశం ఏర్పాటు చేసి వారికి ఉన్న హక్కుల గురించి, బాలల చట్టల గురించి,మరియు విద్యా హక్కుచట్టం పై అవగాహన కల్పించారు, చట్టా ప్రకారం విధ్యార్థులను హింసించడం, మరియు కొట్టడం గాని చెయ్యరాని, అలా చేస్తే చట్టం ప్రకారం తీసుకొనే చర్యలు గురించి అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా చక్కగా చదువుకోవాలని , మంచి భవిష్యత్ ఎంచుకోవాలని సూచించారు. పాఠశాల యాజమాన్యం అనుమతి లేకుండా బయటికి వెళ్లకూడదని , దాని వల్ల ఆడ పిల్లలకు అనేక అగత్యాలు జరిగే అవకాశాలు ఉన్నాయని వివరించారు.విద్యార్థులకు విశ్రాంతి కావాల్సి మంచి సౌకర్యాలను కల్పించాలని పాఠశాల యాజమాన్యసిబ్బందికి ఎస్ పి సూచించారు.ఈకార్యక్రమానికి ఏకలవ్య గురుకుల పాఠశాల ప్రిన్సపాల్ విద్యార్థినిలు పాల్గొన్నారు.



# 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమం పోస్టర్లు విడుదల

**దేవనకొండ అక్టోబర్ 25 సూర్య న్యూస్ :**మండల కేంద్రంలోని 21 వ అఖిల భారత పశుగణన కార్యక్రమం పోస్టర్లు ను తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, మండల పశు వైద్యురాలు అనిల ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశమంతా 21వ అఖిల భారత పశు గణన, ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం అక్టోబర్ 25 నుంచి 2025 ఫిబ్రవరి 28 తేదీ వరకు ఉంటుందన్నారు.పల్లెలలోని ప్రతి కుటుంబాన్ని సందర్శించి పశుగణన చేపట్టేందుకు అధికారులు సిబ్బంది అన్ని చర్యలు తీసుకుంటానని అన్నారు.పశు గణనలో భాగంగా గణన ప్రక్రియ పూర్తయినట్లు చిహ్నంగా ప్రతి ఇంటి ముందు తలుపు కుడి ఎగువ మూలలో స్టిక్కర్లు అతికిస్తారు.ఈ పశుగణన ద్వారా పశువులు, గేదెలు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలతో పాటు వివిధ రకాల కోళ్ళు పక్షులతో సహా 16 రకాల పెంపుడు జంతువులపై జాతుల వారీగా సమాచారాన్ని సేకరిస్తారన్నారు.ఈ గణన ప్రక్రియ పశు సంవర్ధక రంగంపై ఆధారపడిన కుటుంబాల జీవనోపాధికి తోడ్పడేలా కార్యక్రమాల రూపకల్పనకు ఉపకరిసస్తుందన్నారు. జంతువు లు ఉన్న ప్రతి ఒక్కరూ పశు వైద్య అధికారులకు సహకరిం చాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భర్త బండ్లయ్య, మాజీ సర్పంచ్ ఉచ్చిరప్ప,టౌన్ ప్రెసిడెంట్ మస్తాన్,మాజీ ఎంపీటీసీ ఆకుల వీరేష్,రాజశేఖర్, పశువైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.



EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## రీ సర్వేలో వచ్చిన భూ సమస్యల...
# పరిష్కార కార్యక్రమం:తహశీల్దార్ రమాదేవి

**మహానందిఅక్టోబర్ 25 సూర్య న్యూస్** రీ సర్వేలో వచ్చిన భూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ పి.రమాదేవి తెలిపారు.శుక్రవారం



మహానంది మండలం మసీదుపురం గ్రామంలో గ్రామసభను టిడిపి నాయకులు, మండల యూనిట్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గత ప్రభుత్వంలో నిర్వహించిన భూ రీ సర్వేలో లోపాలు ఉన్నట్టు ఈ ప్రభుత్వం గుర్తించి, వాటిని పరిష్కరించడానికి గ్రామసభలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ గ్రామ సభల్లో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరిస్తామన్నారు.ప్రతి సమస్యకి రసీదు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. 6 గ్రామాల్లో రీ సర్వే నిర్వహించడం జరిగిందని, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రీసర్వేలో వచ్చిన భూ సమస్యల వినతులను గ్రామసభలో స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తాహసిల్దార్ కామేశ్వర్ రెడ్డి, ఆర్ఐ సుబ్బారావు, వీఆర్వో మోహన్, టిడిపి నాయకులు ఒంటెద్దు ప్రతాప్ రెడ్డి, అధికారులు,సచివాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుల దినోత్సవం సందర్భంగా
# ఆర్టీసీ కండక్టర్ సుదర్శన్‌కి ఘన సన్మానం



**ఉదయగిరి అక్టోబర్ 25 సూర్య న్యూస్** కళాకారుల దినోత్సవం సందర్భంగా ఉదయగిరి ప్రాంతంలోని కళాకారుడైనటువంటి ఆర్టీసీ కండక్టర్ సుదర్శన్ గారికి సాగర్ సేవా సమితి అధ్యక్షులు ఎండి మన్సూర్అలీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం పూలమాలలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవుల రోశయ్య, ప్రసాద్ రెడ్డి, సిహెచ్ఓ సురేష్ యాదవ్, టీచర్ సంజీవయ్య పాల్గొన్నారు.

# సమగ్ర పోషక యాజమాన్యంపై శిక్షణ



**జగ్గయ్యపేట అక్టోబర్ 25 సూర్యన్యూస్** డాక్టర్ కేఏల్ రావు కృషి విజ్ఞానకేంద్రం (కేవీకే)గరికపాడులో ప్రాథమిక వ్యసాయ సహకార సంఘ ప్రతినిధులకు సమగ్ర పోషక యాజమాన్యంపై శిక్షణ గత తొమ్మిది రోజులుగా కొనసాగుతోంది.సర్టిఫికెట్ కోర్స్ పదొవ రోజు శుక్రవారం కృషి కేంద్రం, లాంఫారం, మరియు ప్రాంతీయ వ్యవసాయ కేంద్రం అమరావతిని ప్రతినిధులు సందర్శించారు.ఈ సందర్శనలో జీవన ఎరువుల ఉపయోగల గురించి మరియు వాటి తయారి విధానం, మొక్కలకు చేస్తున్న ఉపయోగం తెలుసుకున్నారని కోర్స్ ఇంచార్జి డాక్టర్ పిఎన్ శివ ప్రసాద్(సేధ్య విభాగం) తెలిపారు.

## వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో 27 మంది బాల కార్మికులను
# జిల్లా చైల్డ్ వెల్ఫేర్ లేబర్ అథారిటీ అధికారులకు అప్పగింపు





**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్ 25 సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో చైల్డ్ లేబర్ గుర్తించి వారిని సంబంధిత జిల్లా చైల్డ్ వెల్ఫేర్ లేబర్ అథారిటీ అధికారులకు అప్ప చెప్పడం జరిగినది.తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో 27 మంది బాల కార్మికులను( చైల్డ్ లేబర్) గుర్తించి వారిని సంబంధిత జిల్లా చైల్డ్ వెల్ఫేర్ లేబర్ అథారిటీ అధికారులకు అప్ప చెప్పడం జరిగినది.

## ప్రతి పౌరుడికి పోలీసు వ్యవస్థపై కనీస
# అవగాహన ఉండాలి

**సి. ఐ.రాజగోపాల్ నాయుడు**

**హిందూపురం అక్టోబర్ 25సూర్య న్యూస్** ప్రస్తుత సమాజం లో సైబర్ నేరాలు రోజురోజుకీ పెరిగిపోతున్న నేటి తరుణంలో సెల్ ఫోన్ వాడకాన్ని దుర్వినియోగం చేస్తూ



విద్యార్థి యువత పెడదారిని పట్టకూడదని, ప్రతి పౌరుడు పోలీస్ వ్యవస్థ పై అవగాహనా కలిగి ఉండాలి అని పట్టణ సీఐ కె రాజగోపాల్ నాయుడు పేర్కొన్నారు. స్థానిక వన్ టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విద్యార్థుల అవగాహన కార్యక్రమానికి అధ్యక్షత వహించి ప్రసంగించారు. బాధితులు సమస్య పరిష్కారం కోసమై పోలీస్ స్టేషన్ కి వచ్చినప్పుడు రిసెప్షన్ సెంటర్ నుండి కేసుని ఎఫ్ఐఆర్ చేసే వరకు పోలీసులు చట్టపరంగా అనుసరించే విధానాలు, న్యాయస్థానాల ఆదేశానుసారం చేయాల్సిన విధులు, కొన్ని ఘటనల్లో పోలీసులు ఎదుర్కొనే సవాళ్లలో భాగంగా లైఫ్ జాకెట్ ని వాడే విధానం, స్టోన్ గార్డ్, పోలీస్ బైక్, షీ టీమ్స్ తదితర అంశాలపై. వివరించారు. పోలీస్ స్టేషన్ అంటే 24 గంటలు ప్రజల కోసం తెరచి ఉంచబడే ఒక దేవాలయం అని, సత్వర న్యాయం కోసం ప్రజలు నిర్భయంగా ముందుకు వచ్చి న్యాయం పొందవచ్చు అన్నారు. స్థానిక ఎన్.ఎస్. పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన దాదాపు 141 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్న ఈ కార్యక్రమంలో యస్.ఐ లు, కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి ఎస్. రంగనాయకులు, అధ్యాపకురాలు ఆశ, పోలీసు సిబ్బంది,మహిళా పోలీసులు పాల్గొన్నారు. పోలీస్ వ్యవస్థ పనితీరుని చక్కగా విశ్లేషణాత్మకంగా అర్థమయ్యే రీతిలో వివరించిన సి.ఐ కి విద్యార్థులు,ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, కళాశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# ఏ ఐ టి యు సి 105వ ఆవిర్భావ దినోత్సవం

**జయప్రదం చేయండి: ఏ ఐ టి యు సి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్**

**హిందూపురం అక్టోబర్ 25 సూర్య న్యూస్** మండలం కిరికేర సూపర్ ఏ మిల్ వద్ద ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం కామ్రేడ్ డి.బాబు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఏఐటియుసి ఆధ్వర్యంలో కిరికెర సూపర్ ఏ మిల్ కార్మికులు హైకోర్టు నందు కేసు వేశారని అయితే యాజమాన్యం కార్మికులకు మిల్లు మూసి వేసే సమయంలో సెటిల్మెంట్ చేయకుండా ఫ్యాక్టరీ మిషనరీ మరియు భూములు అమ్మి ఇప్పటికే లేఅవుట్ వేసారని అయితే కార్మికులు ఏర్పాటు చేసుకున్న జెండాను ఈ మధ్యనే కొందరు దుండగులు తొలగించడంతో గురువారం మరల జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈనెల 31వ తేదీన అన్ని ఏఐటీయూసీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించాలని అలాగే నవంబర్ 10వ తేదీన హిందూపురం పట్టణంలో భారత కార్మిక చట్టాలు అనే జిల్లాస్థాయి సదస్సు హిందూపురంలో ఏఐటియుసి 105వ వసంతాలులో భాగంగా ఏఐటీయూసీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క ఏ ఐ టీ యూ సీ కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.ఈ



కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి మారుతి రెడ్డి, పట్టణ అధ్యక్షులు జబిఉల్లా, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహామూర్తి, సూపర్ ఏ కార్మిక సంఘం కార్యదర్శి శివప్ప, ట్రెజరర్ రామాంజనమ్మ, ఉపాధ్యక్షులు నరసింహప్ప, సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఆటో యూనియన్ అధ్యక్షులు సమీవుల్లా కార్యదర్శి నౌషాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కమల్ భాష, ఫ్రీకాట్ బి మిల్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నారాయణరెడ్డి, శివ, గౌస్ ఖాన్, నరసింహామూర్తి, దస్తగిరి,తదితరులు పాల్గొన్నారు.

## పిట్స్ వ్యాధి పరిటాల కృష్ణ సతిస్ కు నియోజకవర్గ ఇన్చార్జ్
# దొడ్డి గర్ల సువర్ణ రాజు 15,000 ఆర్థిక సహాయం

**దేవరపల్లి అక్టోబర్ 25సూర్య న్యూస్** దుద్దుకూరు గ్రామంలో జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు సంబ బాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ



దొడ్డిగర్ల సువర్ణ రాజు చేతుల మీదగా దుద్దుకూరు గ్రామంలో పరిటాల శేఖర్ కుమారుడు పరిటాల కృష్ణ సతీష్ పుట్టుక నుంచి ఫిట్స్ తోటి బాధపడటం వల్ల ఆరోగ్యం క్షినించి గత కొంతకాలం నుంచి ఆహారం కూడా తీసుకోలేని స్థితికి ఆరోగ్యం పాడయింది కావున జనసేన పార్టీ తరపున నియోజకవర్గ పెద్దలు మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు సహకారంతో పదిహేను వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ దొడ్డిగర్ల సువర్ణ రాజు నియోజకవర్గ సీనియర్ నాయకులు అనిశెట్టి గంగరాజు, దేవరపల్లి మండల అధ్యక్షులు కాట్నం గణేష్ , గ్రామ గౌరవ అధ్యక్షుడు పాపోలు సురేష్ పోలుమాటి నాని నాయి బ్రాహ్మణ గ్రామ సంఘ అధ్యక్షుడు కడియం సూర్యనారాయణ కట్టంగ శ్రీనివాస్ పవన్ కోమలి సతీష్ మాలే సతీష్ వారి ఇంటికి వెళ్లి సహాయాన్ని అందించడం జరిగింది. సువర్ణ రాజు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారికి జనసేన ఎప్పుడు కూడా చేయూతని అందిస్తుందని కుటుంబానికి భరోసా ఇచ్చారు.

# సనాతన ధర్మ ప్రచారానికి పాదయాత్ర

**భారతీయ ధర్మ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కృష్ణ చరణానంద**

**రాజమహేంద్రవరం (సిటీ )అక్టోబరు 25సూర్య న్యూస్:** స్థానిక శ్రీ ఉమా కోటి లింగేశ్వర స్వామి వారి కల్యాణ మండపం లో భారతీయ ధర్మ పరిషత్ సమావేశం సమావేశం



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ ధర్మ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీ యాజ్ఞవల్క్య రాజాశ్రమ పీఠాధిపతులు శ్రీ కృష్ణ చరణానంద మాట్లాడుతూ ప్రధానంగా



భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలు, జిల్లాలు, తాలూకాలు గ్రామ గ్రామాల్లో సనాతన ధర్మ ప్రచారంతో పాటు పాదయాత్ర చేస్తూ భారతీయులందరికీ జ్ఞాన విజ్ఞాన చైతన్యం కలిగిస్తున్నామని తెలిపారు. భారతీయ సంస్కృతి నాగరికత మీద అవగాహన కల్పిస్తూ, రేపటి పౌరులైన విద్యార్థులకు మనోవికాస తరగతులు ఏర్పాటు చేసి, తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. గో సంరక్షణ గురించి ఎక్కువ ప్రయత్నం చేస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో గో సంరక్షణ కేంద్రం ఉంటే అక్కడ కొన్ని లక్షల గోవులు ఆశ్రయం కలిగించే పరిస్థితి ఉంటుందని,అప్పుడు గోసరక్షణ అనేది పూర్తిగా నెరవేరుతుందని ఈ కార్యక్రమంలో తెలియజేశారు.

# ఎద్దుల బండ్ల పోటీల్లో అపశృతి



**సోమందేపల్లి అక్టోబర్ 25 సూర్య న్యూస్** మండలం లోని వెలుగు మాకూల పల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఎద్దుల బండ్ల పోటీల్లో అపశృతి చోటు చేసుకుంది. గ్రామంలోని గంగమ్మ ఆలయం వద్ద ఎద్దులు పరుగెత్తే క్రమంలో ఓ ఎద్దు గుండెపోటుకు గురై కుప్పకూలింది, దీంతో కొద్ది సేపు పోటీలు నిలిచి పోయాయి, కొత్త చెరువుకు చెందిన నాగప్ప అనే రైతు తన ఎద్దు ను పోటీల్లో పాల్గొనడానికి రాగా ఎద్దు మృతి చెందింది,కాగా రూ. 1లక్ష 90 వేల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు, గ్రామస్థులు ఎద్దుకు అంత్యక్రియలు చేపట్టారు. బాధిత రైతును ఆదుకుంటామని గ్రామస్థులు తెలిపారు.

## పార్డ్ ఇండియా ఆధ్వర్యంలో బడి తర్వాత
# విద్యాబోధన ప్రారంభం

**దేవరపల్లి అక్టోబర్ 25 సూర్య న్యూస్** ప్రముఖ సేవా సంస్థ ఇరకాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ మరియు పార్డ్ ఇండియా సంయుక్త నిర్వహణలో ఏర్పాటు చేసిన బడి తర్వాత విద్యా భోధన



కార్యక్రమాన్ని స్థానిక యర్నగూడెం జిల్లా పరిషత్ హైస్కూల్ లో ముఖ్య అతిథి,ప్రముఖ పారిశ్రామిక వేత్త ఎస్.కాశీ విశ్వనాథ్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఊబా చంద్రరావు మాట్లాడుతూ విద్యాభివృద్ధి దిశగా పార్డ్ ఇండియా చేపడుతున్న బడి తర్వాత విద్యాభోదన విద్యార్థుల ఎదుగుదలకు ఎంతగానో దోహదపడుతుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులందరు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులందరికి నోటు పుస్తకాలు, పెన్నులు,తదితర స్టేషనరీ వస్తువులను పంపిణీ చేయడం జరిగింది. అలాగే ముఖ్య అతిథులు కాశీ విశ్వనాదం,చంద్రరావులను దుస్సాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్డ్ ఇండియా కార్యవర్గ సభ్యులు దేవరాజు అచ్యుతరావు,సోమశెట్టి వెంకట్రావు, విద్యాకమిటీ చైర్మన్ బొంతా సోమరాజు, సత్యనారాయణ, కె. నాగరాజు, బాబురావు, బి. నాగమణి, జి.నాగమణి,జి. హేమ కుమార్ తదితర ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## గుంతల మయంగా మారిన రోడ్డుకు గ్రావెల్తో మరమ్మత్తు

**కర్నూలు బ్యూరో అక్టోబర్ 25 సూర్య న్యూస్:** జిల్లా లోని ఆలూరు నియోజకవర్గం లోని ఆలూరు, బళ్ళారి వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా మారడంతో ఆలూరు లోని స్థానిక మినరల్ వాటర్ నిర్వాహకుడు తన సొంత నిధులతో రహదారికి గ్రావెల్లో వేసి తాత్కాలిక మరమ్మత్తులను చేపట్టారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో కురిసిన వరుస వర్షాలకు ప్రధాన



రహదారి గుంతల మయంగా మారి ప్రయాణికులు వాహనదారుల రాకపోకలకు అస్తవ్యస్తంగా మారడంతో దీన్ని గుర్తించి ప్రజా సామాజిక సేవలో భాగంగా గ్రావెల్ను వేసి ప్రయాణికుల ఇబ్బందులను అరకొరగా తీర్చడానికి తమవంతుగా సహాయ సహకారాలు అందించినట్లు ఆయన తెలిపారు. ప్రయాణికులు వాహనదారులు పడుతున్న ఇబ్బందులను చూసి స్థానికుడైన అనిల్ కుమార్ చౌదరి సొంత నిధులతో గ్రావెల్ వేయటానికి చూచి వాహనదారులు ఆయనను అభినందించారు.

# అసురక్షితమైన లైంగికంతో ఎయిడ్స్ వస్తుందని మీకు తెలుసా...? డాక్టర్ చైతన్య

## ఎయిడ్స్ లేని సమాజాన్ని స్థాపిద్దాం.. కోర్ సంస్థ ప్రతినిధి తులసి

## ఎయిడ్స్ వ్యాధి పై విస్తృత అవగాహన కల్పిస్తున్న కోర్ సంస్థ

**చిన్నగొట్టిగల్లు అక్టోబర్ 25సూర్య న్యూస్ :** అసురక్షితమైన లైంగిక విధానాలతో ఎయిడ్స్ వ్యాధి వస్తుందని ఎర్రవారి పాలెం మండల డాక్టర్ చైతన్య అన్నారు.శుక్రవారం ఎర్రవారి పాలెంలో ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన కల్పించడానికి మీకు తెలుసా అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ చైతన్య మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి వచ్చిన వ్యక్తుల రక్తాన్ని ఇతరులకు మార్పిడి చేసినా,ఈ వ్యాధి వచ్చిన వారికి వాడిన సిరంజ్ లను ఇంకొకరికి వాడినా ఎయిడ్స్ వ్యాధి తప్పకుండా సంక్రమిస్తుందని అన్నారు.ఈ ఎయిడ్స్ వ్యాధి వచ్చినవారు క్రమ రహిత జ్వరంతోను, విరేచనాలతోనూ, బరువు తగ్గడం వంటి లక్షణాలను కలిగి ఉంటారని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి వచ్చిన వారితో కలిసి భోజనం చేసినా,వారు వాడిన దుస్తులను ఇంకొక్కరు వాడినా, వారితో కలిసి చేతులు కలిపినా ఎయిడ్స్ వ్యాధి వస్తుందని అనుకోవడం వట్టి అపోహ మాత్రమేనని అన్నారు.కోర్ సంస్థ ప్రతినిధి తులసి మాట్లాడుతూ కండోమ్ ప్రాముఖ్యతను వివరిస్తూ లైంగికంగా కలవడం తప్పని పరిస్థితి అయితే కండోమ్లను తప్పకుండా వాడాలని అన్నారు.ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన లేకపోవడంతో ఈ వ్యాధి బారిన పడ్డ ఎంతోమంది యువత అర్థాం



తరంగా తమ జీవితాలను భుగ్గిపాలు చేసుకుంటు న్నారని ఆమె తన ఆందోళనను వ్యక్తం చేశారు.బాల్య దశ నుంచే వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ వ్యాధి నిర్ధారణ కొరకు ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు.

## ప్రయాణీకులకు మెరుగైన...
# సేవలు అందించాలి

**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్**

**ఆర్టీసీ అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి టి.జి భరత్**

**కర్నూలు అక్టోబర్ 25సూర్య న్యూస్** ఆర్టీసీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంతో పాటు చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై క్రమపద్ధతిలో ముందుకు వెళుతున్నట్లు రాష్ట్ర



పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. నగరంలోని ప్రభుత్వ అతిథి గృహంలో జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీనివాసులుతో పాటు ఇతర అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. కర్నూలు జిల్లాలో ఆర్టీసీ బస్టాండుల పరిస్థితి గురించి ఆరా తీశారు. ఆర్టీసీకి ఉన్న స్థలాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలో సమగ్రంగా నివేదిక తయారు చేయాలని చెప్పారు. ఇదే సమయంలో ప్రయాణీకుల సౌకర్యార్థం చేపట్టాల్సిన అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కర్నూలు బస్టాండు, ఆదోని, ఆలూరు, మంత్రాలయంలలో గల ఖాళీ స్థలాలను %బూ%-15 ప్రకారం టెండర్లు పిలిచి అభివృద్ధి చేయడంతో పాటు ఆదాయం సమకూరే అవకాశం ఉందని అధికారులు మంత్రికి వివరించారు. ప్రయాణీకుల సౌకర్యం కోసం బస్టాండులో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి టి.జి భరత్ అధికారులకు చెప్పారు. తక్కువ దూరం ప్రయాణాలు సాగే రూట్లలో ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురావడంపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో కర్నూలు డిప్యూటి చీఫ్ మెకానికల్ ఇంజినీరు హరినాథ్ బాబు , కర్నూలు-1 మరియు కర్నూలు-2 డిపో మేనేజర్లు మరియు అసిస్టెంట్ మేనేజర్లు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ల ద్వారా 5 రూపాయలకే
# నాణ్యమైన, రుచికరమైన ఆహారం

**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి. భరత్**

**కర్నూలు అక్టోబర్ 25 సూర్య న్యూస్ :** పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను







ఏర్పాటు చేసి నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని 5 రూపాయలకే అందిస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్ తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో సూపర్ స్పెషాలిటీ విభాగం పక్కన ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి. భరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తమ పార్టీ అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్ ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. కర్నూలు నియోజకవర్గంలో పేదలకు అవసరమైన ప్రదేశాలలో 3 అన్న క్యాంటీన్ లు ఏర్పాటు చేశామని, ఇప్పటికే 2 అన్న క్యాంటీన్ లను ప్రారంభించుకున్నామని ఈ రోజు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఏర్పాటు చేసిన 3వ అన్న క్యాంటీన్ ప్రారంభించుకుంటున్నామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల రాయలసీమలోనే అతిపెద్ద ఆసుపత్రి అని, ఇక్కడికి ప్రజలు నిరంతరం పెద్ద సంఖ్యలో వస్తుంటారని.. ఇలాంటి వారికి తక్కువ ఖర్చుతో నాణ్యత గల ఆహారాన్ని అందించాలనే లక్ష్యంతో ఈరోజు ఇక్కడ అన్న క్యాంటీన్ ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. పేద ప్రజల కడుపు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్న క్యాంటీన్ ల ద్వారా కేవలం 5 రూపాయలకే నాణ్యతతో కూడిన అల్పాహారం, భోజనాలను అందచేస్తోందన్నారు. గత ప్రభుత్వంలో అన్న క్యాంటీన్ లను తీసివేయడంతో పేద ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారన్నారు. ప్రజలకు మేలు చేకూరే విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మంచి ప్రభుత్వమని మంత్రి పేర్కొన్నారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ కార్యక్రమాలను అంచల వారిగా అమలు పరుస్తున్నారన్నారు. ఎక్కడలేని విధంగా మన రాష్ట్రంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కర్నూలు నగరంలో 5 అన్న క్యాంటీన్ లను ఏర్పాటు చేశాము, కల్లూరు పరిధిలోని పరిమళ నగర్, సెట్కూర్ కార్యాలయం వద్ద, కలెక్టరేట్ ఆవరణలో, పాతబస్టాండ్ కొండారెడ్డి బురుజు సమీపంలో ఒక్కటి, ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు ఒక్కటి మొత్తం 5 క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అవసరమైన పనుల కోసం నగరానికి వచ్చే పేదలకు అన్న క్యాంటీన్ ల ద్వారా 5 రూపాయలకే ఆహారం అందించడం వల్ల ఆకలి తీరడంతో పాటు డబ్బు ఆదా అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు .తొలుత అన్న క్యాంటీన్ ను ప్రారంభించిన అనంతరం మంత్రి, కలెక్టర్ స్వయంగా ప్రజలకు అల్పాహారాన్ని వడ్డించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, టూరిజం డైరెక్టర్ ముంతాజ్, కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ సి ప్రభాకర్ రెడ్డి , స్టేట్ క్యాన్సర్ ఇన్ స్టి ట్యూట్ డైరెక్టర్ డాక్టర్ సి.ఎస్.కె ప్రకాష్, మరియు వివిధ విభాగాల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# టీడిపి సభ్యత్వం నమోదు చేసుకోండి

**ఆలూరు టీడిపి ఇంచార్జీ వీరభద్ర గౌడ్**



**కర్నూలు బ్యూరో అక్టోబరు25 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గం లో ఉన్న ఆరు మండలాలలో టీడిపి అధిష్టానం ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం నుంచి ఆరంభం అవుతుందని ప్రతి కార్యకర్త తప్పక సభ్యత్వం తీసుకోవాలని ఆలూరు టీడిపి ఇంచార్జీ వీరభద్ర గౌడ్ శుక్రవారం కోరా రు. మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జి లు పార్టీ సీనియర్ నాయకులు సభ్యత్వ నమోదు లో పాల్గొని గ్రామ స్థాయిలో ప్రతి కార్యకర్త సభ్యత్వం పొందేలా చూడాలన్నారు.సభ్యత్వం ఉంటే టీడిపి పార్టీ అనేక ప్రయోజనాలు అమలు చేస్తోందన్నారు. రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకుంటే రూ.5 లక్షల ప్రమాద భీమా వర్తిస్తుందన్నారు .ఆలూరు నియోజకవర్గంలోని 6 మండలాల్లో ఈ సభ్యత్వ నమోదు ప్రక్రియను విజయవంతం చెయ్యాలని ఆయన పిలుపునిచ్చారు.ఆదివారం ఆలూరు టీడిపి కార్యాలయం లో సబ్యత్వ నమోదు ను అరంభిస్తునట్లు ఆయన తెలిపారు.

## డి సి సి శంకర్ నాయక్ వ్యాఖ్యానాలను...
# ఖండించిన బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు

**మిర్యాలగూడ టౌన్ అక్టోబర్ 25సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పట్టణ బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశములో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ వ్యాఖ్యానాలను బీ ఆర్ ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. నిన్న నల్లగొండలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రధాత మాజీమంత్రి సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డిపై, ఇతర బీఆర్ఎస్ మాజీ శాసన సభ్యులపై అనుచిత వ్యాఖ్యాలు చేయడం వెనకాల కాంగ్రెస్ పార్టీ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి హస్తం ఉన్నది.ఇటువంటి నీచమైన రాజకీయాలు చేయడం కోమటిరెడ్డి వెంకటరెడ్డికి సబబు కాదని విమర్శించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో ఎత్తిపోతల పథకాలు తీసుకొచ్చి సాగు నీరు అందించడమే కాకుండా ఫ్లోరైడ్ మహమ్మరిని పూర్తిగా పారదోళడానికి తెలంగాణ ప్రథమ ముఖ్యమంత్రి నల్లగొండ జిల్లా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ని విస్మరించారనిదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చకుండా ఉద్దేశపూర్వకంగానే ప్రజల దృష్టిని తమ నాయకుల ద్వారా ప్రతిపక్ష పార్టీల నాయకులపై అసందర్భ అనుచిత వ్యాఖ్యానాలు చేయించి కాలం గడపాలని చూడడం




విడ్డూరం.మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు మిర్యాలగూడ లో చేసిన అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు చిల్లర రాజకీయాల ద్వారా పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు. పాలక పార్టీ యొక్క దిగజారుడు రాజకీయాలను ఎండగడతామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమములో బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు అంగోతు హాతీరాం నాయక్, మాజీ ఎంపిపి ధనావత్ బాలాజీ నాయక్, ధీరావత్ రవి నాయక్ నాయకులు ధనావత్ ప్రకాష్ నాయక్, సచిన్ నాయక్, సాధినేని శ్రీనివాస రావు, మాలావత్ రవీందర్ నాయక్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ధీరావత్ పాచ్చు నాయక్, మాలావత్ బాలశంకర్ నాయక్, వా0కుడోతు రవీందర్ నాయక్, దస్రు నాయక్, రమావత్ వినోద నాయక్, వా0కుడోతు రమేష్ నాయక్, రవి నాయక్, షేక్ ఫయాజ్, పున్నా నాయక్, రమేష్ నాయక్, ఏడుకొండలు, జెట్టి లింగయ్య, తలకొప్పుల సైదులు, చెన్నబోయిన వీరయ్య, కే. సైదులు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# నేటి నుండి టిడిపి సభ్యత్వ నమోదు

**మండల కన్వీనర్ రుద్రమ నాయుడు**



**యాడికి అక్టోబర్ 25సూర్య న్యూస్** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు నేటి నుండి టిడిపి సభ్యత్వ నమోదు మండల వ్యాప్తంగా చేయనున్నట్లు మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. సభ్యత్వ నమోదుకు రూ.100 సాధారణ రుసుము, రూ5000 శాశ్వత సభ్యత్వ రుసుము ఉందన్నారు. సభ్యత్వము తీసుకున్న వారికి రూ. 5లక్షల బీమా సదుపాయం ఉంటుందన్నారు. అలాగే సభ్యుడి కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం, ఉపాధి కోసం కూడా పార్టీ సాయం అందిస్తుందన్నారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ సభ్యత్వానికి అర్హులన్నారు. పార్టీ సభ్యత్వం యాడికి మండలంలో అత్యధికంగా చేయించడానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు తెలిపారు.

## మేలుకోండి అధికారులారా..
# మేలుకోండి..!

**వర్షం లేదు వరదా లేదు కానీ వరదలా పారుతున్న నీరు**

**మిర్యాలగూడ టౌన్ అక్టోబర్ 25 సూర్య న్యూస్:-** మిర్యాలగూడ పట్టణంలో ఎలాంటి వర్షం వరద లేకపోయినప్పటికీ కూడా పట్టణం నడిబొడ్డున రాజీవ్ చౌక్ వద్ద మురుగు కాలువ నీరు వరదల రోడ్డుపై పారుతుంది. ఇకనైనా అధికారులు లారా మేలుకోండి అంటూ



ప్రజలు ప్రశ్నిస్తున్నారు.స్థానిక ఎమ్మెల్యే నేను నా మిర్యాలగూడ అంటూ పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టినప్పటికీ పట్టణ పరిశుభ్రత నా ధ్యేయమంటూ ప్రచారానికే పరితమయ్యారే తప్ప పట్టణంలోని ఎక్కడ అపరిశుభ్రత అక్కడే ఉంది. డ్రైనేజీలు పోలికలు సరిగా తీయకపోవడం వల్లే ఈ నీరంతా రోడ్డుపై వచ్చి చేరుతుందని అదేవిధంగా వార్డులో కూడా అపరిశుభ్రత దర్శనమిస్తుందని కూడా ప్రజలు వాపోతున్నారు. దయచేసి ప్రచారానికి ప్రాధాన్యత ఇవ్వకుండా శుభ్రతలో కూడా ముందుండాలని వార్డులోని సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే మాదిరిగా ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు.

## శాసనసభ్యులు చేతుల మీదగా నూతన అల్ట్రా
# పల్లె వెలుగు బస్ సర్వీసును ప్రారంభం

**బత్తుల బలరామకృష్ణ దంపతులు**







**తూర్పుగోదావరి /రాజానగరం అక్టోబర్ 25 సూర్య న్యూస్:** రాజమండ్రి గోకవరం బస్టాండ్ నుండి కోరుకొండ మీదుగా గోకవరం వెళ్లేందుకు సరైన బస్సు ప్రయాణ సౌకర్యం లేక మహిళలు, విద్యార్థులు, రైతులు, కార్మికులు, కర్షకులు, కూలీలు కొన్నాళ్లుగా ఇబ్బంది పడుతున్న సందర్భంలో స్థానిక ఎన్ డి ఏ నాయకులతో కలిసి తమ ఇబ్బందులను రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ విన్నవించుకోగా తక్షణమే స్పందించిన ఆర్టీసీ సంబంధిత ఉన్నతాధికారులతో నేరుగా సంప్రదింపులు జరిపి నూతన బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది. శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ నూతన అల్ట్రా పల్లె వెలుగు బస్ సర్వీస్ కు ఆర్టీసీ ఉన్నతాధికారులు, ఎన్డీఏ శ్రేణులతో కలిసి కొబ్బరికాయ కొట్టి, శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ దంపతులు రిబ్బన్ కట్ చేశారు. అదే బస్సులో ప్రయాణం చేస్తూ ప్రజలు కష్టసుఖాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉన్నత అధికారులు, ఎన్డీఏ జనసేన, తెలుగుదేశం, బిజెపి శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి ఓ.ఆర్.జీ జనరల్ సెక్రటరీ మధుకర్ తో
# విశ్వహిందూ ధర్మ పరిరక్షణ అధ్యక్షులు కంబాల భేటీ

**విజయవాడ పార్లమెంట్ లో మర్యాద పూర్వకంగా కలిసిన శాలువతో సత్కారం**





**తూర్పుగోదావరి/ గోకవరం అక్టోబర్ 25 సూర్య న్యూస్:-** భారతీయ జనతా పార్టీ ఓ ఆర్ జీ జనరల్ సెక్రటరీ మధుకర్ తో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు భేటీ అయ్యారు. శుక్రవారం విజయవాడలోని పార్లమెంట్ కార్యాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనతో భేటీలో భాగంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు తాను చేసిన పలు సేవ కార్యక్రమలు ఆయనకు వివరించారు. అంతే కాకుండా ఇటీవలే రాష్ట్ర ఉపాధ్యక్షులు వేటుకూరి సూర్య నారాయణ రాజు తన సీఎండీ కె ఎస్ పి వి ఫిన్స్ లే అవుట్ కార్యాలయానికి వచ్చి అభినందించినట్లు తెలిపారు అంతే కాకుండా నేటితో తాను చేపట్టిన బిజెపి సభ్యత్వాలు 20 వేలకు చేరాయని ఆయన తెలిపారు. బిజెపి ఓ ఆర్ జి జనరల్ సెక్రటరీ మధుకర్ కంబాల శ్రీనివాసరావును అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో బిజెపి పార్టీ మరింత బలపడడానికి, రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు సేవలు పార్టీకి ఎంతో అవసరమని అన్నారు. ప్రజల్లో ఆయనకు ఉన్న ఆదరణ, సమాజ శ్రేయస్సుకు, అభివృద్ధికి ఆయన చేస్తున్న విశిష్ట సేవలు భారతీయ జనతా పార్టీకి ఎంతగానో దోహదపడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, కట్టా నూకేశ్వర విజయ కళ్యాణ్, దేవిపట్నం మండల బిజెపి నాయకులు కుండ్ల సాయి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి సంస్థ ప్రభుత్వ ఐ.టి.ఐ, ధవళేశ్వరం అధ్వర్యంలో
# జాబ్ మేళా ద్వారా నూతనంగా 17 మందికి ఉపాధి

**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్ 25 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు జిల్లా ఉపాధి సంస్థ, ప్రభుత్వ ఐ.టి.ఐ, ధవళేశ్వరం అధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా లోని నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించుటకు గాను జరిగిన జాబ్ మేళా" తూర్పు గోదావరి జిల్లా బొమ్మూరు లోని ధవలేశ్వరం ఐటిఐ ప్రాంగణం లో "జాబ్ మేళ" నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా జిల్లా నైపణ్యాధికారి గంటా సుధాకర్ మరియు జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్, ప్రిన్సిపాల్ ప్రభుత్వ ఐటిఐ రాధాకృష్ణన్



మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళాలు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నా యని,అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ జాబ్ మేళా లో 3 కంపెనీలు పాల్గొన్నాయని 59 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా 17 మంది ఎంపిక అయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిలు డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ హరీష్ చంద్ర ప్రసాద్ ,జిల్లా నైపుణ్యాధికారి గంటా సుధాకర్ , ఏ డి ఎస్ డి ఒ పెరుమాళ్,కళాశాల ట్రైనింగ్ ఆఫీసర్ యం విష్ణు బాబు , స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ సురేష్ గండి, జిల్లా నియామక అధికారిణి డి.పావని ప్రియ పాల్గొన్నారు.